తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 286 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 28 జనవరి 2024 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పేరుకే ప్రభుత్వ పాఠశాల

# కనబడేదంతా కుప్పతొట్టే



### డ్రైనేజీ కుంపటిలో విద్యార్థుల జీవితాలు

- పట్టించుకోని పాలకులు.. నిద్రావస్థలో అధికారులు
- జులాయిలకు అడ్డాగా మారిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల
- ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ కు అడ్డా
- అసౌకర్యమైన మరుగుదొడ్లతో విద్యార్థుల అవస్థలు
- పందులకి కేరాఫ్ అడ్రస్.... పాఠశాలే...!

వివరాలు 2 లో


## ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్న కేసీఆర్



2 లో..

## రద్దయిన కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన

మరోరోజుకి వాయిదా పడ్డ పర్యటన కార్యక్రమం



2 లో..

## బహుజనవాదం రాజకీయ ఉద్యమంగా మారాలి

డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



2 లో..

# రాష్ట్రంలో కుల గణన

### ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉంటాం : సీఎం ప్రకటన

### అద్దె భవనాల పాఠశాలల వివరాల సేకరణకు ఆదేశాలు జారీ



హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కుల గణన చేపడతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.

యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్

మిగతా 2 లో



## ఫిబ్రవరి 1 ముగియనున్న సర్పంచుల పదవీకాలం

### పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకానికి రంగం సిద్ధం

### ప్రభుత్వానికి జాబితా పంపించిన కలెక్టర్లు

తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వచ్చే నెల 1న సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు జాబితాలను కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్రంలో మొత్తం 12,777 గ్రామ పంచాయతీలున్నందున వీటికి అవసరమైన మేరకు నియామకాలు జరగాలన్న ప్రభుత్వ సూచన మేరకు నిర్ణీత నమూనాలో కలెక్టర్లు జాబితాలను రూపొందించారు. ప్రతి

## మేడారం జాతరకు సీఎం రేవంత్‌కు మంత్రులు, పూజారుల ఆహ్వానం

### సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటానని హామీ ఇచ్చిన సీఎం



హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం మహా జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ పోస్టర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు

మిగతా 2 లో



## ఆటోలో ప్రయాణించి ఆటో కార్మికులకు మద్దతు తెలిపిన కేటీఆర్

### ఉచిత బస్సు పథకం ద్వారా ఆటోవాలాల పరిస్థితి దుర్భరమైందని ఆందోళన వ్యక్తం

తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆటోలో ప్రయాణించారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడ్ నుంచి జూబ్లీహిల్స్ లో తెలంగాణ భవన్ వరకు ఆయన ఆటోలో వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా

మిగతా 2 లో

## కోదండరాం, మీర్ అమీర్ లను ఎమ్మెల్సీలుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఎంపిక చేశారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ గవర్నర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా

మిగతా 2 లో

# పేరుకే ప్రభుత్వ పాఠశాల.. కనబడేదంతా కుప్ప తొట్టే

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలోకి డ్రైనేజీ కుంపటి. చదువుకునే విద్యార్థుల జీవితాలతో చెలగాటం. వివరాల్లోకి వెళ్లితే జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముఖా ద్వారం నుండి మొదలు పెడితే క్రీడా ప్రాంగణం, భోజనం చేసే ప్రదేశంతో సహా తరగతి గదుల వరకు కూడా అడుగడుగునా విద్యార్థులకు కలిగే అసౌకర్యాల దృశ్యాలు కళ్ళకి కట్టినట్టు కనిపిస్తుంది. ఈ పాఠశాల ముఖ ద్వారం నుండి ఎంఈవో కార్యాలయం, హైస్కూల్, ఫైర్ స్టేషన్, భవిత స్కూల్ లకి వెళ్లాల్సి ఉంటుంది. అయినా సరే ఇన్నింటికి మురికి కాలువ దాటి పోవాల్సిందే. ఐనప్పటికి ఎవరికీ పట్టనట్టుగా వ్యవహారిస్తున్నట్లు ఈ దృశ్యలే నిదర్శనం. ఏరులై పారుతున్న మురికి కాలువలు, అధికారిక కార్యాలయాల పరిసర ప్రాంతాలలో మురికి, చెత్త, డ్రైనేజీ లీకేజ్ ఉన్న కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిద్రిస్తున్నారు.



### పట్టించుకోని పాలకులు

విద్యార్థులు ఏమైపోతే నాకేంటి అనే ధోరణిలోనే గత పాలకులు, ప్రస్తుత పాలన పరిస్థితులు కనిపిస్తున్నాయి. పాఠశాల ముఖ ద్వార ప్రదేశంలోనే మురికి డ్రైనేజీ లీక్ అయి పాఠశాల ప్రాంగణంలోకి, విద్యార్థులు క్రీడా ప్రాంగణంలోని మురికి నీరు ప్రవహిస్తున్నా కూడా ఏమాత్రం పాలకులు పట్టించుకోవడం లేదు.



### జులాయిలకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా అని ఆరోపణలు

రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జులాయిలకి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా మారి పాఠశాల నడుస్తున్న వేల, సమయం ముగిసిన వేల, సెలవు దినం రోజున ఈ కార్యకలాపాలు మూడు పూలు, ఆరు కాయలుగా నడుస్తాయి.

### ప్రైవేట్ వాహనాలను పార్కింగ్ ఇక్కడే..!

ఇన్ని కార్యాలయాలు ఉండి ఈ ప్రాంగణంలోకి ఇష్టం ఉన్నట్టు వచ్చి పోయే ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ ప్రదేశం కూడా ఇక్కడే ఉండటం, ఆ ప్రదేశం అంతా చెత్త చెదారం, దుమ్ము ధూళి, ఇతరతర ఉండేటివి చెప్పాల్సిన పని లేదు.





### పందులకి కేరాఫ్ అడ్రస్ పాఠశాలనే

**పాఠశాల ప్రాంగణంలో సమయం లేకుండా, అప్పుడు ఇప్పుడు అనే అనేది లేకుండా ఎప్పుడైనా రావచ్చు, పోవచ్చూ అన్నట్టుగా ఎప్పుడైనా సరే తరగతి గదులలోని రాకపోవడమే తప్పా అన్ని చోట్ల తిరుగుతున్నాయి. విద్యార్థులకు మద్యాహ్న భోజనం తినే సమయంలో పిల్లల చుట్టూ తిరుగుతూ ఉంటాయి.**



### కరువైన మరుగుదొడ్ల సౌకర్యం.. అవస్థలు పడుతున్న విద్యార్థులు



పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులు మరియు 10 మంది ఉపాధ్యాయులు ఉన్న ఈ పాఠశాలలో సరైన మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారు. ఈ పాఠశాల మండల కేంద్రంలో నట్టనడుమ ఉన్నందుకు బయటికి వెళ్లే పరిస్థితి కూడా లేదు. గ్రౌండ్ లో ఆటలు ఆడుకోకుండా డ్రైనేజీ నీరు, చెత్త చెదారం, ప్రైవేట్ వాహనాలు ఉంచడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీ నుండి వచ్చే మురుగు నీరు గ్రౌండ్ లోకి రావడం వల్ల వాసన, తరగతి గది వరకు వస్తుంది. ఆటలు ఆడుకునే సమయంలో బయటి నుండి వచ్చే ప్రైవేట్ వ్యక్తులు ఆడుకోకుండా ఇబ్బంది గురి చేస్తున్నారని, ఏంటి అని అడిగితే దబాయిస్తు, బయటికి వచ్చాక మీ అంతు చూస్తామని బెదిరిస్తునట్లు విద్యార్థులు తెలిపారు. - పాఠశాల విద్యార్థులు

*ఎన్ని సార్లు పాలకులకు, అధికారులకి పిర్యాదులు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇక్కడి పరిస్థితులు స్థానిక పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయంలో పిర్యాదులు అందిన కూడా ఇప్పటి వరకు ఫలితం శూన్యం. విద్యార్థుల జీవితాలు ఆగమవ్వడానికి, అనారోగ్యం పాలవ్వడానికి కారణమే పరిసర ప్రాంతాలే అని వాపోతున్నారు.*
*- ఉపాధ్యాయుల బృందం*



## ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్న కేసీఆర్

తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 1న గత ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. స్పీకర్ సమక్షంలో ఆయన ప్రమాణం చేస్తారు. గజ్వేల్ నుంచి గెలిచిన కెసిఆర్ ఆసుపత్రిలో చేరడంతో ఇప్పటి వరకు ప్రమాణ స్వీకారం చేయలేదు. కెసిఆర్ గత ఏడాది డిసెంబర్ 7న అర్ధరాత్రి తన ఫాంహౌస్‌లో బాత్రూంలో కాలు జారిపడ్డారు. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయమై ఆసుపత్రిలో చేరారు. ఇటీవల ఆయన కోలుకున్నారు. దీంతో త్వరలో ప్రమాణం చేయనున్నారు. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. గజ్వేల్ నుంచి కెసిఆర్ వరుసగా మూడోసారి విజయం సాధించారు. ఇటీవలి ఎన్నికల్లో సమీప బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45 వేల మెజార్టీతో విజయం సాధించారు. కామారెడ్డి నుంచి కూడా పోటీ చేసినప్పటికీ బిజెపి నుంచి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి చేతిలో ఓడిపోయారు. కామారెడ్డి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పోటీ చేశారు. కానీ నాటి ముఖ్యమంత్రి అభ్యర్థులు కెసిఆర్, రేవంత్ రెడ్డిలని ఓడించి వెంకటరమణారెడ్డి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. కాగా, ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలామంది గత డిసెంబర్ నెలలోనే ప్రమాణం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులచే ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించిన మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ప్రమాణం చేయించారు. బిజెపి ఎమ్మెల్యేలు మాత్రం గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ అయ్యాకే ప్రమాణం చేశారు. ఇదిలా ఉండగా గజ్వేల్‌లో కెసిఆర్ వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు. ఎన్నికల్లో ఆయనకు 1,11,684 ఓట్లు పోలయ్యాయి. 45వేలకుపైగా మెజారిటీ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌పై విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం నుంచి గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తూ వస్తున్నారు.

## రద్దయిన కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన

తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన రద్దుతో కార్యక్రమాలన్నీ మరోరోజుకి వాయిదా పడ్డాయి. దీంతో బీజేపీ చేపట్టాల్సిన చర్యలు, మంత్రివర్గ కూర్పుపై బీజేపీ కార్యాలయంలో చర్చ జరుగుతోంది. దీనిపైనే ప్రస్తుతం షా దృష్టిపెట్టారు. ముందుగా నిర్ణయించిన షెడ్యేల్ ప్రకారం అమిత్ పర్యటన జరిగితే.. శనివారం మధ్యాహ్నం 1.05 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకునేవారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మహబూబ్ నగర్‌కు 1.35 గంటలకు వెళ్లేవారు. ఆ తర్వాత సుదర్శన్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీలతో సమావేశం కావాలనుకున్నారు. 2.55 గంటలకు మహబూబ్ నగర్ నుంచి కరీంనగర్ బయలుదేరి. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని, కరీంనగర్ లోక్‌సభతో పాటు, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ కార్యకర్తలకు నేతలకు దిశానిర్దేశం చేయాలని భావించారు. సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ నుంచి బయలుదేరి 6 గంటలకు తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ లో మహిళా సమ్మేళనంలో పాల్గొనాలనుకున్నారు. బిహార్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన తెలంగాణ పర్యటన రద్దయింది. బిహార్‌లో ఆర్జేడీతో తెగదెంపులు చేసుకునే యత్నంలో సీఎం నితీశ్ కుమార్ ఉన్నారు. దీంతో బీజేపీ చేపట్టాల్సిన చర్యలు, మంత్రివర్గ కూర్పుపై బీజేపీ కార్యాలయంలో చర్చ జరుగుతోంది. దీనిపైనే ప్రస్తుతం షా దృష్టిపెట్టారు. ముందుగా నిర్ణయించిన షెడ్యేల్ ప్రకారం అమిత్ పర్యటన జరిగితే శనివారం మధ్యాహ్నం 1.05 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకునేవారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మహబూబ్ నగర్‌కు 1.35 గంటలకు వెళ్లేవారు. ఆ తర్వాత సుదర్శన్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీలతో సమావేశం కావాలనుకున్నారు. 2.55 గంటలకు మహబూబ్ నగర్ నుంచి కరీంనగర్ బయలుదేరి. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని, కరీంనగర్ లోక్‌సభతో పాటు, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ కార్యకర్తలకు నేతలకు దిశానిర్దేశం చేయాలని భావించారు. సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ నుంచి బయలుదేరి 6 గంటలకు తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ లో మహిళా సమ్మేళనంలో పాల్గొనాలనుకున్నారు. అమిత్ షా పర్యటన రద్దుతో ఈ కార్యక్రమాలన్నీ మరోరోజుకి వాయిదా పడ్డాయి.

## బహుజనవాదం రాజకీయ ఉద్యమంగా మారాలి

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): బహుజనవాదం బలమైన రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా ఏర్పడ్డ బంధు సొసైటీ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాధికారంతోనే బహుజనులకు సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. బహుజనుల మహనీయుల విగ్రహాలు గ్రామాల్లో ఎన్ని పెట్టినా అధికారం దక్కదన్న ఆయన బహుజనుల ఓట్లు బహుజనులు వేసుకుంటేనే రాజ్యాధికారం దక్కుతుందన్నారు. అధిపత్య పార్టీలకు ఓట్లు వేసినంతకాలం బహుజనులు బతుకులు మరవన్నారు. రాష్ట్రంలో ఉన్న కుల సంఘాల నాయకులకు స్పష్టమైన లక్ష్యం ఉండాలన్న ఆయన కుల సంఘాల నాయకులు ఎన్నికల చివరి రోజుల్లో ఆధిపత్య పార్టీలకు అమ్ముడు-పోతున్నారని తెలిపారు. బహుజనుల ఎన్నో ఏళ్లుగా పాలితులుగానే ఎందుకు ఉంటున్నారో నిరంతరము ఆలోచించి,రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో కుల గణన

మొదటి పేజీ తరువాయి

ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటేడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. దీంతో స్కూళ్ల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువుకోవటం ద్వారా వారిలో ప్రతిభా పాఠవాలు పెరుగుతాయని, పోటీ తత్వం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్ ల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకుంటే ప్రత్యామ్నాయంగా అదే సెగ్మెంట్లో మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకుపైగా విస్తీర్ణమున్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్ గా తీర్చిదిద్దే అవకాశాలుంటే పరిశీలించాలని ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థల, కంపెనీల సహకారం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ) ఫండ్స్‌ను సమీకరించాలని, ముందుకు వచ్చే దాతల నుంచి విరాళాలు స్వీకరించి ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, పుస్తకాలకు కూడా సీఎస్ఆర్ ద్వారా నిధులు సమీకరించాలని అధికారులకు సూచించారు. కళ్యాణ మస్తు, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్ ను రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న బీసీ స్టడీ సర్కిళ్లను ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం యూనిట్ గా ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 01 ముగియనున్న సర్పంచుల పదవీ కాలం

మొదటి పేజీ తరువాయి

అధికారి హోదా, ఏ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఉంటారు.. సెల్‌ఫోన్ నంబరు, వారు నిర్వహించే శాఖ తదితర సమాచారాన్ని క్రోడీకరించారు. 12 వేల మందికిపైగా అధికారులు, సిబ్బంది అవసరం ఉన్నందున ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవులో ఉన్న వారిని వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్లు సమాచారం ఇచ్చారు. ప్రత్యేకాధికారుల నియామకానికి సంబంధించి ఈ నెల 29న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది. వచ్చే నెల 1న సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున అంతకంటే ముందే ప్రత్యేకాధికారులు గ్రామాలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకోవాలని ఆయా పంచాయతీలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వం నిర్దేశించనుంది. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ సహాయ ఇంజినీర్లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ ఇంజినీర్లు, సమగ్ర శిశు అభివృద్ధి సేవాసంస్థ (ఐసీడీఎస్) సూపర్‌వైజర్లు, మండల విద్యాధికారులు, వ్యవసాయాధికారులు, పశు వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, ఉద్యాన అధికారులు, ఉప తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, టైపిస్టులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లు, స్కూలు అసిస్టెంట్లు ప్రత్యేక అధికారులుగా ఉండనున్నట్లు సమాచారం.

## మేడారం జాతరకు సీఎం రేవంత్ కు మంత్రులు, పూజారుల ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు రావాలని సీఎం రేవంత్రెడ్డి కి ఆహ్వానం అందింది. మేడారం ఆలయ పూజారుల సంఘం సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను సచివాలయంలో శనివారం అందజేసింది. వచ్చే నెలలో జరుగనున్న మేడారం జాతర ఏర్పాట్లు, సంబంధిత పనులపై దేవాదాయశాఖ అధికారులు సీఎం రేవంత్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ సమక్షంలో మేడారం జాతర పోస్టర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23న మేడారం జాతరకు వెళ్లి సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి మేడారం పూజారుల సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు.

## కోదండరాం, మీర్ అమీర్ లను ఎమ్మెల్సీలుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ రెండు ఎమ్మెల్సీ పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదట వీటి భర్తీ కోసం దాసోజు శ్రవణ్, కె.సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. ఈ ఫైలును గవర్నర్‌కు పంపించగా ఆమె తిరస్కరించిన విషయం తెలిసిందే.

## ఆటోలో ప్రయాణించి ఆటో కార్మికులకు మద్దతు తెలిపిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

విస్తృతస్థాయి కార్యక్తల సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం యూసుఫ్‌గూడ్‌లో పాల్గొని కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. సమావేశం తర్వాత కారులో కాకుండా ఆటోలో బయలుదేరి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. భద్రతా సిబ్బంది కూడా ఆయనను ఆటోలోనే అనుకరించారు. సమావేశంలో కేటీఆర్ ఆటో కార్మికుల పరిస్థితిపై స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటోవాలాల పరిస్థితి దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేసారు. ఆటోలో ప్రయాణించి వారికి మద్దతు తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూడా ఉన్నారు.

### పథకం అంటే పద్దతిగా ఉండాలి.. ఆగమాగంగా కాదు ఉచిత బస్సు పథకంపై కేటీఆర్ విమర్శలు

తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ఏదైనా పథకం పెడితే ముందూ, వెనుకా చూసుకొని, అన్నీ సరిగ్గా ఉన్నాయా, లేదా చూసుకొని పెట్టాలి తప్ప, ఏదో చేసినమా అంటే చేసినం అనే దానికి ఆగమాగం చేయకూడదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకంపై కేటీఆర్ విమర్శలు చేశారు. ఈ పథకం వల్ల ప్రజలు దుష్పరిణామాలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పథకాలు ప్రవేశపెట్టే ముందు అన్నీ ఆలోచించుకోవాలని కాంగ్రెస్‌కు చురకలు అంటించారు. శనివారం (జనవరి 27) హైదరాబాద్‌లో పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్'లో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆర్థిక పతనం దిశగా చైనా!

చైనాలో ఏం జరుగుతోంది? చాలా మందికి అర్థంగాని, గందరగోళ పరిచే ప్రశ్న. అక్కడి వ్యవస్థ, ఆర్థికరంగం గురించి గతంలో చెప్పిన, వర్తమానంలో చెబుతున్న జోస్యాల సంగతేమిటి? భారత ఉత్పాదక రంగ పిఎంఐ (పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్) 2023 డిసెంబర్‌లో పద్దెనిమిది నెలల కనిష్టానికి నవంబరులో ఉన్న 56 నుంచి 54.9 కి తగ్గిందన్నది వార్త. ఎందుకటా కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బలహీనంగా పెరగడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ సూచిక 50 అంతకు మించి ఉంటే ఉత్పాదక రంగం విస్తరిస్తున్నట్లు, తగ్గితే దిగజారుతున్నట్లు లెక్క. గడచిన 30 నెలలుగా 50కి పైగా నమోదు అవుతోంది. చైనాలో నవంబరులో ఉన్న 50.7 పిఎంఐ డిసెంబరులో 50.8కి పెరిగిందని కాయిక్సిన్ సర్వే వెల్లడించింది. చిత్రం ఏమిటంటే చైనా ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం గడచిన ఆరు నెలల్లో డిసెంబరులో ఫ్యాక్టరీ ఉత్పాదకత తగ్గింది. ప్రభుత్వం సర్వేకు ఎంచుకున్న బడా కంపెనీలకు, కాయిక్సిన్ ఎంచుకున్న చిన్న, మధ్య తరహా సంస్థలు కాస్త బాగా పని చేస్తున్నట్లు కొందరు అదీ ఇదీ రెండు సరైనవే అని చెప్పారు. చైనాలో జరుగుతున్న ఆర్థిక మార్పులు కొన్ని సమస్యలను ముందుకు తెచ్చిన మాట వాస్తవం. గతంలో శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న పరిశ్రమలు, వ్యాపారాల స్థానంలో ఆధునిక ఉత్పాదక, సాంకేతిక మార్పులు ప్రవేశించాయి. ఈ కారణంగా ఉపాధి రంగం మీద కొన్ని ప్రతికూల ప్రభావాలు పడి సర్దుబాటు సమస్య తలెత్తింది. ఇది ప్రతి దేశంలోనూ జరిగిందే, జరుగుతున్నదే. ఒకనాడు మన దేశంలో సాధారణ డిగ్రీ చదువుకుంటే మెరుగైన ఉపాధి లభించేది. ఇప్పుడు అది కొరగానిదిగా మారింది. దాన్ని చేతపట్టుకొని ఉపాధి పొందలేకపోతున్నారు. అందుకే మన కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పథకాలను అమలు జరుపుతున్నది. అది ఎంత మేరకు పనికి వచ్చేది, దానిలో శిక్షణ లేకుండా సర్టిఫికెట్లు ఇస్తూ ఎంత అవినీతి జరిగేదీ, నైపుణ్యాలు ఎంత అన్నది వేరే సంగతి. చైనాలో పరిశ్రమల్లో వస్తున్న మార్పులు శిక్షణ సమస్యలనే ముందుకు తెస్తున్నాయి. వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఉంది అంటే కొందరికి నమ్మకం కలగడం లేదు. చైనా ఏం చెప్పినా, ఏం చేసినా నమ్మనివారు ఎప్పుడూ ఉంటారు. మార్కెట్లో అనిశ్చితి కారణంగా జపాన్‌లో కూడా ఫ్యాక్టరీ కార్యకలాపాలు తగ్గాయి. పిఎంఐ అంతకు ముందు నెలలో ఉన్న 48.3 నుంచి డిసెంబరులో 47.9కి తగ్గింది. యాభై కంటే తక్కువగా ఉన్నప్పటికీ జపాన్ మాంద్యంలో ఉందని చెప్పరుగానీ అంతకంటే ఎక్కువ ఉన్న చైనాలో మాంద్యం ఉందని చిత్రిస్తారు. పిఎంఐలను బట్టే మాంద్యాల్లోకి పోయినట్లు లేదా బయటపడినట్లు పూర్తిగా చెప్పలేము. అది ఒక సూచిక మాత్రమే. చైనా, ఇతర దేశాల కంటే మన దేశ సంయుక్త పిఎంఐ ఎక్కువగా కనిపిస్తోంది. అదే వాస్తవమైతే వస్తు, సేవల ఎగుమతుల్లో అది ప్రతిబింబించాలి. 2023 గణాంకాలు ఇంకా ఖరారు కానందున 2022ను ప్రామాణికంగా తీసుకుంటే ప్రపంచంలో తొలి పది వస్తు ఎగుమతి దేశాల జాబితాలో మనకు చోటులేదు. పోనీ అంతర్గత డిమాండ్‌పెరిగితే డిసెంబరు నెలలో వస్తూత్పత్తి పిఎంఐ పద్దెనిమిది నెలల కనిష్టానికి ఎందుకు తగ్గినట్లు? విజువల్ కాపిటలిస్ట్ డాట్‌కావ్స్ సేకరించిన సమాచారం ప్రకారం 2022లో వివిధ దేశాల వస్తు ఎగుమతులు ఇలా ఉన్నాయి. 1. చైనా 3.6 లక్షల కోట్ల డాలర్లు, 2. అమెరికా 2.1ల. కో.డా, 3.జర్మనీ 1.7లక్షల కోట్ల డాలర్లు, 4. నెదర్లాండ్స్ 965.5 బిలియన్ డాలర్లు, 5. జపాన్ 746.9 బి.డా, 6. దక్షిణ కొరియా 683.6 బి.డా, 7. ఇటలీ 656.9 బి.డా, 8. బెల్జియం 632.9 బి.డా, 9. ఫ్రాన్స్ 617.8 బి.డా, 10. హాంకాంగ్ 609.9 బి.డా, 11. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 598.5 బి.డాలర్లుగా ఉన్నాయి. మన ఎగుమతులు 453.58 బి.డాలర్లు. ముందే చెప్పుకున్నట్లు పిఎంఐ ఒక దేశ ఆర్థిక రంగ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించదు. అది ఇతర దేశాల పరిస్థితిని బట్టి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 2015 డిసెంబరు రెండున మింట్ పత్రిక విశ్లేషణలో వివిధ దేశాల పిఎంఐల వివరాలను ఇచ్చింది. దాని ప్రకారం జపాన్ 52.6 తో అగ్రస్థానంలో ఉండగా భారత్ 50.3, తైవాన్ 49.5, వియత్నాం 49.4, దక్షిణ కొరియా 49.1, చైనా 48.6, మలేషియా 47, ఇండోనేషియా 46.6గా ఉంది. అంటే మన దేశం అప్పుడే చైనా కంటే మెరుగైన స్థితిలో ఉన్నట్లే. అలాంటిది ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ఎగుమతుల్లో ఎందుకు ఎదుగుదల లేదు. మేకిన్, మేడిన్ ఇండియాల జాడ ఎక్కడ? పిఐబి 2022 జూలై 29న విడుదల చేసిన సమాచారం ప్రకారం 2017 18లో జిడిపిలో వస్తు ఎగుమతుల శాతం 11.4 కాగా, 2021 22లో 13.3 శాతంగా పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల సగటు 11.78 శాతం ఉంది. వస్తు, సేవల ఎగుమతులు ఈ కాలంలోనే 18.8 శాతం నుంచి 21.4 శాతం మధ్య ఉన్నాయి. సగటు 19.5 శాతమే ఉంది. అందువలన వాటిలో కూడా పెద్దగా పెరుగుదల లేదు. మాక్రోట్రెండ్స్ అనే పోర్టల్ నిర్వహిస్తున్న సమాచారం ప్రకారం 2004 నుంచి 2013 వరకు ఏటా సగటున మన దేశ జిడిపిలో 22.1% ఎగుమతులు జరిగాయి. ఈ లెక్కన మోడీ ఏలుబడిలో దిగుమతులు పడిపోయినట్లా, పెరిగినట్లా ? చైనాలో మాంద్యం%‌%ా% ఒప్పుకొన్న జిన్‌పింగ్ అనే శీర్షికలతో పాటు అనేక వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఆర్థికంగా చైనా ఎంతో ఇబ్బందుల్లో ఉందని, వాణిజ్యాలు గడ్డుస్థితిని ఎదుర్కొంటున్నాయని, జనాలు ఉపాధి పొందలేకపోతున్నారని, కొంత మందికి రోజువారీ అవసరాలు తీరడం లేదని, వర్తమాన స్థితి గురించి దేశాధినేత జి జిన్‌పింగ్ నూతన సంవత్సర సందేశంలో చెప్పినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అసలు చైనా నేత ఏం చెప్పారు? జి జిన్‌పింగ్ చైనా భాషలో ఇచ్చిన సందేశాన్ని విదేశీ మంత్రిత్వశాఖ ఆంగ్లంలో అనువదించి విడుదలచేసింది. దానిలో అనేక ఆకాంక్షలను వెలిబుచ్చారు. వాటితో పాటు దిగువ మాటలను చెప్పారు. 'ప్రయాణంలో మనం కొన్ని ఎదురు గాలులను ఎదుర్కోవాల్సి ఉ ంటుంది. కొన్ని సంస్థలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. కొంత మంది పౌరులు ఉపాధిని వెతుక్కోవడంలో, మౌలిక అవసరాలను తీర్చుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాలు వరదలు, తుపాన్లు, భూకంపాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొన్నాయి. ఇవన్నీ నా మదిలో అగ్రభాగాన ఉన్నాయి'. ఈ మాటలను పట్టుకొని చైనా ఆర్థిక స్థితి గురించి చిలవలు పలవలుగా వ్యాఖ్యానాలు చేశారు. జిన్‌పింగ్ గడచిన సంవత్సరంలో చైనా ఎదుర్కొన్న అంశాలను ప్రస్తావించారు.

# హుజుర్నగర్ నియోజకవర్గం డప్పు బృందం ఢిల్లీ పరేడ్ లో



గరిడేపల్లి, జనవరి 27(తీన్మార్ న్యూస్): ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ సహకారంతో సంగీత నాటక అకాడమీ అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో ఢిల్లీ పరేడ్ లో డప్పు ప్రదర్శన చేయటం సంతోషకారమని అన్నారు. నారీశక్తి లో మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి దేశ రాజధాని ఢిల్లీ లో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఢిల్లీ పరేడ్ లో పాల్గొన్నా డప్పు కళాకారులూ అప్పన్నపేట గ్రామానికి చెందిన కల్పనా, నాగమణి, సంధ్య, అనురాధ,భువనేశ్వరి, రోష్ణవి, పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మార్త, అనిత, కల్మల్చెరువు గ్రామానికి చెందిన లావణ్య, ధనమ్మ, పొనుగోడు గ్రామానికి చెందిన రజిత, నవ్య, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన సంధ్య, మహిళా డప్పు, కళాకారులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుని

## సన్మానించిన మండల అధ్యక్షులు



పెబ్బేరు, జనవరి 27(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వనపర్తి నియోజకవర్గ మండల అధ్యక్షులు కలిసారు. వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా తర్వాత కష్టకాలంలో వనపర్తి జిల్లాకు అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత ఎన్నో రకాలుగా పార్టీని ముందుకు నడిపించి రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేస్తూ అన్ని మండలాల అధ్యక్షులతోనా సమన్వయం ఏర్పరచుకొని, మండలాలలో పార్టీ విజయవంతంగా ఎదిగి కిందిస్థాయి ప్రజల్లోపల కూడా నరేంద్ర మోడీ అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గణనీయంగా ఓటు శాతాన్ని పెంచుకొని, అన్ని మండలాలలో పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నడవడానికి కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారు ఇకముందు కూడా పార్టీలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ అధ్యక్షులు బచ్చు రాము, పెబ్బేరు రూరల్ అధ్యక్షులు భగవంతు యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వెంకటస్వామి, ఘనపూర్ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, గోపాల్ పేట్ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ లు కలిశారు. రాబోయే పార్లమెంటు బిజెపి ఎన్నికలలో భారతీయ జనత పార్టీ కచ్చితంగా నాగర్ కర్నూల్ సీటు కైవసం చేసుకుంటుందని ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని బచ్చు రాము తెలిపారు. భారతదేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 సీట్లు పైగా పార్లమెంట్ సీట్లు రావడం కచ్చితంగా వస్తున్నాయని ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని మరోసారి నరేంద్ర మోడీని దేశ ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# షేక్ ముస్తఫా కు నట వైభవ కీర్తి కిరీటి

## 2023 అంతర్జాతీయ పురస్కారం




పాలకవీడు, జనవరి 27(తీన్మార్ న్యూస్): శ్రీ కళావేదిక నిర్వాహకులు కత్తి మండ ప్రతాప్, కొల్లు రమాదేవి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ ఘన సభలో సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండల పరిధిలో జాన్ పహాడ్ గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా కి నట వైభవ కీర్తి కిరీటి 2023వ అంతర్జాతీయ పురస్కారం అవార్డు అందుకున్నారు. ఆయనను శ్రీశ్రీ కళావేదిక సాహితి సౌరాబాలు నిర్వాహకులు పూలమాలతో శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించి పురస్కారం అందజేసినట్టు షేక్ ముస్తఫా శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కళాకారుడు షేక్ ముస్తఫా మాట్లాడుతూ చిన్నతనము నుండి సుమారు 35 కళా రంగాల్లో కళాకారుడుగా చేసి విశిష్టమైన సేవలను ఆ సమస్త వారు గుర్తించి ఈనెల 21న ఆదివారం ఈ అవార్డు అందజేసినట్టు ఆయన తెలిపారు. అభినందనలు వెల్లువ కిన్నెర కళాకారుడు పద్మశ్రీ నంది, హనుమ, గరుడ, మరెన్నో, ప్రసారించుకున్న అవార్డు గ్రహీత మొగిలయ్య కళాకారుడు షేక్ ముస్తఫా కి ఈ అవార్డులు రావడం పట్ల ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. జాన్ పహాడ్ గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా కి ఈ అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులపాటు గ్రామస్తులు కళాకారుడు ఆయనకు అభినందనలు తెలిపారు.

# 1992-93 పూర్వ విద్యార్థులు ప్రభుత్వ

## పాఠశాలకు క్రీడ సామాగ్రి అందజేత



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 27(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కొల్లూర్ గ్రామములో ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–93 పూర్వ పూర్వ విద్యార్థులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పాఠశాల కావలసిన కొంత సామాగ్రిని క్రీడ వస్తువులను అందజేశారు. దాదాపు 60 వేల రూపాయల ఖర్చుచేసి అందచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి వెంకట పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం మా యొక్క సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు ఎల్లేశం, శ్రీనివాస్ చారీ, అంజయ్య పూర్వ విద్యార్థులు అయిన విష్ణువర్ధన్, సదానందం వెంకట పాపిరెడ్డి రవి, వెంకన్న, ఉపేందర్, బాబు, శీను, రఫీయొద్దీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురంలో రైతు వేదిక ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల





యాదగిరిగుట్ట, జనవరి 27(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట మండలం, లోని సైదాపూర్ గ్రామం లో రైతు వేదిక ని శనివారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ రైతులు రైతు వేదిక ని ఉపయెగించుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారులు రైతు వేదిక ల ద్వారా రైతులకి సమావేశం లు పెట్టి వ్యవసాయ రంగం లో ఆధునిక పద్ధతులు, సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ చీర శ్రీశైలం , జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధ, సైదాపూర్ సర్పంచ్, సర్పంచుల పురం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, కో ఆప్షన్ సభ్యులు యాకుబ్, యాదగిరిగుట్ట ఏడి పద్మావతి, ఏఓ రాజేష్ కుమార్, ఉపసర్పంచ్ సురేఖ, సీస కృష్ణ, భరత్, వెంకట్ రెడ్డి, ఏఈఓ వెంకట్ రావు, వార్డ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ చేసిన అక్కమ్మ



పెబ్బేరు, జనవరి 27(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి 19మంది విద్యార్థినిలకు పరీక్షల నిమిత్తం ప్యాడ్ లను స్థానిక 2వ వార్డు కౌన్సిలర్, సామాజిక కార్యకర్త మంద అక్కమ్మ పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి అద్వర్యంలో కుటుంబ అక్షరాస్యత దినోత్సవం సందర్భముగా వితరణ చేశారు. ప్యాడ్ ల వితరణపై విద్యార్థినిలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఉత్తమ సూపరిండెంట్ గా జోగు శ్రీనివాస్ రెడ్డికి అవార్డు



**– "సూర్యాపేట జిల్లా స్థాయి ఉత్తమ ప్రతిభ కు అవార్డు"**

గరిడేపల్లి, జనవరి 27(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామవాసి జోగు శ్రీనివాస్ రెడ్డికి 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ సూర్యాపేట జిల్లా స్థాయిలో మెల్లచేరువు ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న జోగు శ్రీనివాస్ రెడ్డి ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకున్నారు.

# మంచి నూనె గానుగ ప్రారంభం



**– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర ప్రతినిధి, జనవరి 27(తీన్మార్ న్యూస్):వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండల కేంద్రంలో మహిళ సమాఖ్య నిధుల నుండి మంజూరైన గురు రాఘవేంద్ర మంచి నూనె గానుగ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి.జె బాబు జన్మదిన వేడుకలలో పాల్గొని ఎమ్మెల్యే జియంఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం బాలికల పాఠశాలలో టీఎస్ –పిఆర్టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఎంపీడీవో కు సన్మానం



రాజాపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): రాజపేట ఎంపీడీవో గా చక్కటి విధులు నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలిచిన జ్ఞాన ప్రకాష్ రావు జిల్లా ఉత్తమ ఎంపీడీవో గా ఎంపికై అవార్డు పొందిన సందర్భంగా శనివారం రాజపేట ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించిపలువురు అభినందించారు. ఎంపీఓ దినకర్ తో పాటు రాజపేట మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# జనరంజక పాలన సాగిస్తున్న సీఎం రేవంత్

**– పదేళ్ల కెసిఆర్ కుట్రలకు తెలంగాణ ప్రజలు బలి**
**– ప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వహిస్తాను**
**– సీఎంకు మాజీ మంత్రి మోత్కుపల్లి శుభాకాంక్షలు**



హైదరాబాద్, జనవరి 27(తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి జన రంజక అద్భుతమైన పాలన అందిస్తున్నారని మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు మోతుకుపల్లి నర్సింహులు అన్నారు. ఈ మేరకు శనివారం తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ నెల రోజుల పాలన చూస్తుంటే చాలా సంతోషంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఒరవడితో ముందుకు సాగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉన్నదని భావనను కల్పిస్తుంది అన్నారు. భవిష్యత్తులోనే ఇదే వర్ని కొనసాగించాలని మేధావులు, ప్రజా సంఘాల నేతలతో సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రి, పగలు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా పాలనలో తన వంతు పాత్ర నిర్వహిస్తానని స్పష్టం చేశారు. తన అనుభవాన్ని సలహాలను ప్రభుత్వానికి ప్రజలకు ఇవ్వడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని అన్నారు. టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. కెసిఆర్ ఆటలు ఇక తెలంగాణలో సాగవని మొత్తం తెలంగాణలో పార్లమెంట్ సీట్లు అన్నీ కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తెలంగాణ మాదిగలంతా ముక్త కంఠంతో కేసీఆర్ కు చరమగీతం పాడి కాంగ్రెస్ కు పట్టం కట్టారని గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని అన్నారు. ప్రజల వద్దకు పాలనగా రేవంత్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలు 10 సంవత్సరాలు కేసీఆర్ కుట్రలకు బలయ్యారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలన సామాన్య ప్రజలకు అందుబాటులో ఉ ంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త గిరెడ్డి ముకుంద రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ సగరపు ప్రసాద్, తెలంగాణ యువ నాయకులు మాతంగి శ్రీనివాస్, జననేత జనతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రాముడు ఢిల్లీ పీఠంపై మోదీ

## ఉంటేనే దేశ ప్రజలకు క్షేమం

**– మూడోసారి కేంద్రంలో బిజెపి గెలుపుకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి**
**– భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**







రాజాపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): అయోధ్యలో రాముడు ఢిల్లీ పీఠంపై మోడీ ఉన్నప్పుడే దేశ ప్రజల సుఖ సంతోషాలతో క్షేమంగా ఉంటారని అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. రాజాపేట మండలం భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు కాయితీ బాల్ రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం శనివారం జరుగగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, విశ్వకర్మ యోజన కన్వీనర్ నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ విశ్వకర్మ యోజన, నర్సన్న బీమా, మొదలగు పథకాలను వివరిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిదంగా ముందుకు పోవాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని చెప్పారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, ఆలేరు నియోజకవర్గం కన్వీనర్ శేరిగే శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్షణ్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, నమిలే సర్పంచ్ మమత రమేష్, చల్లూరి ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, రేణుకుంట ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, మహిళా అధ్యక్షురాలు బూర్గు రాణి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రారంభానికి ముందు రాజపేట మాజీ సర్పంచ్ బిళ్ళకుదురు బాలయ్య మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన సేవలను గుర్తు చేశారు.


# బడి మానేసిన బాలున్ని, బడిలో చేర్పించిన పారా లీగల్ వాలంటీర్





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 27(తీన్మార్ న్యూస్): కుటుంబ సమస్యల కారణంగా గత నాలుగు నెలల నుండి బడి మానేసిన బాలున్ని గుర్తించి, బడిలో చేర్పించిన సంఘటన శనివారం బస్వాపురం లో చోటుచేసుకుంది. పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం, తుక్కాపురం గ్రామానికి చెందిన రాసాల రాజమల్లు అక్టోబర్ 5, 2023 న ఓ కేసులో అరెస్టు అయి జైలులో ఉంటున్నాడు. ఆరోజు నుండి రాజమల్లు భార్య మాధవి, కుమార్తె హన్విక, మరియు కుమారుడు రాసాల ప్రణీత్ (7) లు బస్వాపురం లో అమ్మమ్మగారైన చుక్కల అండమ్మ ఇంటిలో ఉంటున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో ప్రణీత్ ను చేర్పించుటకు ఆదార్ కార్డులు, రేషన్ కార్డులు తుక్కాపురం ఇంట్లోనే ఉండిపోవడంతో రాసాల ప్రణీత్ బడి మానేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇట్టి విషయాన్ని పారా లీగల్ వాలంటీర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా జడ్జి ఆదేశానుసారం రాసాల ప్రణీత్ ను శనివారం బస్వాపురం లోని ప్రాథమిక పాఠశాల లో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగయ్య, వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా సభ్యులు మచ్చ ఉపేందర్, ఉపాధ్యాయులు సైదులు, ప్రణీత్, అమ్మమ్మ చుక్కల అండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మేఘారెడ్డి భరోసా



పెబ్బేరు, జనవరి 27(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి గ్రామానికి చెందిన కలమూరి భీసమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మేఘారెడ్డి భరోసాగా మృతురాలి భర్త రాములుకు రూ.5000/- రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంధం రాము, సోమగౌడ్, బాలగౌడు, శ్యాంసుందర్ గౌడు, బోల్లి ఈశ్వరయ్య, గంధం సాయికుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం రాజు, గంధం శివ, గంధం రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): రాజాపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.మాధవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయునిలు బి.మంజుల, ఏ.మాధవి లత, పి.శిరోమణి, ఎస్.నాగమణి, ఆర్.పద్మ, కె.వరలక్ష్మిలు న్యాయ నిర్ణయ నేతలుగా వ్యవహరించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా పదవ తరగతి విద్యార్థిను లు ప్రధానోపాధ్యాయులుగా డి.సరిత, కలెక్టర్ గా బి.అక్షిత డీఈవోగా సిహెచ్.అనూష, ఎంఈఓ గా కే.చైతన్య, ఎండిఓ గా కే .ప్రియాంక, ఎంపీటీసీగా జి.హిందూ, సర్పంచ్ గా కే.అంజలి పాత్రలు పోషించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులందరూ పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతి ప్రధానం చేశారు.

# లింగయ్య మృతదేహానికి నివాళులు

## అర్పించిన ఎమ్మెల్యే సతీమణి పుష్ప



రామన్నపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ఆవుల లింగయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట గంగుల వెంకట్ రెడ్డి, కందిమల్ల గోపాల్ రెడ్డి, చలమల్ల నవీన్ కుమార్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, నోముల విష్ణు, ముత్యాల శివ, కడారి నాగరాజు, ఆవుల యుగేందర్, సన్నీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత విఠలచార్యకి సన్మానం

***– తన గ్రంథాలయానికి రూ.30000/- రూపాయలు***
***– అందజేసిన పీవీ శ్యామ్ సుందర్ రావు***



రామన్నపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): పద్మశ్రీ అవార్డు గ్రహీత కురెళ్ళ విఠలాచార్యులు సన్మానం సత్కరించి, గ్రంథాలయానికి 30,000 ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం ను బిజెపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పూర్వ అభ్యర్థి పి.వి.శ్యాంసుందర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకరికంటి మొగులయ్య, అశోక్, రామకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, మాదూరి ప్రభాకర్ రావు, బిజెపి మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్, చిట్యాల టౌన్ అధ్యక్షులు కూరల శ్రీను, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏలూరు శ్యామ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చానకొండ మల్లికార్జునచారి, ఓబీసీ మోర్చా జిల్లా ఉ పాధ్యక్షులు పల్లపు దుర్గయ్య, చిక్కు బాబురావు రాజు, గండికోట హరీష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం అమలును పర్యవేక్షించిన ఆర్టీసీ ఈడి





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 27(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకోసం తొలిసారిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకం "మహాలక్ష్మి పథకం"ను తెలంగాణ, హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. పురుషోత్తం శనివారం యాదగిరిగుట్ట డిపోను సందర్శించి పథకం అమలవుచున్న తీరును పరిశీలించారు. పథకం అమలు పై సంతృప్తి వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట డిపోలో అన్నీ విభాగాలను తనిఖీ చేసి ఉద్యోగులకు కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కొండపైకి వెళ్లి భక్తులకు దేవస్థానం వారి సహాయంతో నడుపుతున్న ఉచిత బస్సుల విషయం పై దేవస్థాన ఈఓ తో సమావేశం నిర్వహించారు. కొండపైకి నడుపుతున్న ఉచిత బస్సులు ఉ పయోగించుకొనే భక్తుల సౌకర్యం కొరకు కొండపైన బస్ స్టాండ్ నందు భక్తులు క్యూలైన్ ద్వారా బస్సులు ఎక్కేవిధంగా రైలింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈఓ ను కోరారు. కొత్త బస్టాండ్ పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్.మాధవి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి..శ్రీనివాస్ మరియు ఇతర డిపో అధికారులు మరియు హైదరాబాద్ జోన్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



# మేడారం జాతర పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ములుగు, జనవరి 27 (తీన్మార్ న్యూస్): మేడారం జాతర పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ హరిత హొటల్, దేవాలయ పరిసరాలు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఊరట్టం రోడ్డు అభివృద్ధి పనులు, కన్నేపల్లి సారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల ద్వారా ప్రతిపాదిత పనులన్నీ ఈ నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాత్కాలిక పనులు, అప్పటికప్పుడు చేయాల్సినవి ప్రణాళికాబద్ధంగా పూర్తికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వుండి, పనుల పర్యవేక్షణ చేస్తున్నట్లు, ప్రతిరోజు పనుల పురోగతిని సమీక్షిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. పనులు నాణ్యత తో, నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా జిల్లా స్థాయి అధికారులతో జోనల్ వైజ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు, ఈ బృందాలు ప్రతిరోజు క్షేత్ర సందర్శన చేసి, పనుల నాణ్యత, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకొంటాయని, పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పిస్తాయని కలెక్టర్ అన్నారు. కన్నేపల్లి సారలమ్మ దేవాలయం వద్ద టాయిలెట్స్ మరమ్మతులు చేయించాలని, సెంటర్ లో ఉన్న వీధి దీపాల మరమత్తులు చేపట్టి వెంటనే అందుబాటు లోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సదుపాయాలకల్పనకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ రాజేందర్, ఈ ఈ పి అర్ అజయ్ కుమార్, డి పి ఓ వెంకయ్య, తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాలుగు లేబర్ కోడ్ లను రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలి



**నిజామాబాద్ జిల్లాలో కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గాంధీ చౌక్ నుండి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ**

కంటేశ్వర్ : 700 మంది పైగా ప్రాణత్యాగం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రపంచాన్ని ఆలోచింపజేసిన రైతంగ పోరాటం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెడలు వంచి ఆయనే చేసిన రైతు వ్యతిరేక మూడు చట్టాలని ఆయనతోనే రాతపూర్వకంగా రద్దు చేయింకొనేలా చరిత్ర సృష్టించింది. సంక్షేమ పథకాలు ప్రవేశపెడతావని హామీ ఇచ్చినా అది హామీకే పరిమితమై ఆచరణకు నోచుకోలేదు. అందుకోసం హామీలు అమలు చేయాలని ప్రతి గణతంత్ర దినోత్సవం రోజు నిరసన ర్యాలీ చేపడుతూ ప్రభుత్వ దృష్టికి, రాజకీయ పార్టీల దృష్టికి సమాజం దృష్టికి తీసుకెళ్తున్నాం. కనీసం 75వ గణతంత్ర దినోత్సవ జరుపుకుంటున్న తరుణంలోనైనా అమలు చేస్తాడేమో అని శుక్రవారం స్థానిక గాంధీ చౌక్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు దేవారం అధ్యక్ష వహించగా..ఎస్ కే ఎం జిల్లా కమిటీ నాయకులు పెద్ది వెంకట్రాములు, పల్లపు వెంకటేష్, రాజేశ్వర్, గంగాధరప్ప, గంగారాం, జెపి గంగాధర్, గుమ్మల గంగాధర్, నందిపేట గంగాధర్, భాస్కర్, గంగారెడ్డి పాల్గొనగా.. మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, ట్రేడిన్లు, విద్యార్థి సంఘాలు, వృత్తి సంఘాలు, మహిళా సంఘాలు పాల్గొన్నాయి. సిఐటియు జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు శంకర్ గౌడ్- నూర్జహాన్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఓమయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు భూమయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇడగొట్టి సాయిలు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు విగ్నేష్, నగర కార్యదర్శి మహేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వతంత్రానంతరం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోరాటం చేసి, 700 మంది పైగా ప్రాణాలను త్యాగం చేసి, రైతు వ్యతిరేక చట్టాలని వెనక్కి తిప్పికొట్టిన ఘనత రైతు వీరోచిత పోరాటానికి దక్కింది. ఆ సందర్భంగా రైతు సంక్షేమం కోసం ఇచ్చిన హామీలని ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేయకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాగే వ్యవసాయ కూలీలకు పని కల్పించడం కోసం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర పన్నుతున్నారు. అందులో భాగమే ఉపాధి పని క్షేత్రాలలో ఉదయం సాయంత్రం ఫోటోలు తీసి రెండు ఫోటోలు ట్యాలీ అయితేనే డబ్బులు ఇస్తామని బెదిరిస్తున్నారు.

పైగా 80% పైగా ఉన్న పేద రైతులు వృత్తిదారులు కూలీ లు ఓటేసి గెలిపిస్తేనే ప్రధానమంత్రి అయ్యాడు అన్న విషయాన్ని మర్చిపోయి ఆయనకు అధికార పీఠాన్ని కట్టబెట్టిన ప్రజలను దొంగలుగా చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అందులో భాగమే ఉపాధి పక్షేత్రాలలో డ్రోన్ల ద్వారా పరిశీలించి ఉదయం సాయంత్రం తీసిన ఫోటోలకు డ్రోన్ తీసిన ఫోటోలకు ట్యాలీ అయితేనే పైసలు ఇస్తామని అంటున్నారు. ఇప్పటికే అనేక నెపాలతో ఒక కోటి మందిని జాబ్ కార్డ్ నుంచి తగ్గించిన నీచ చరిత్ర మోడీ కున్నదని ఎద్దేవా చేశారు. అలాగే సంఘటిత సంఘటిత రంగ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి అభద్రత భావం కల్పించి, కార్పొరేట్ సంస్థలకు పారిశ్రామిక సంస్థలకు బానిసలుగా మార్చినటువంటి నీచ చరిత్ర మోడీకి ఉన్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని అయినా ఈ సమస్యలను పరిష్కరించకపోతే రేపు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# భోజనంలో పురుగులు ఆసుపత్రికి పరుగులు

**- అస్వస్థతకు గురైన పాఠశాల విద్యార్థులు**
**- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**
**- ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులంటూ తల్లిదండ్రుల ఆరోపణలు**



కోదాడ జనవరి 27 (తీన్మార్ న్యూస్) మధ్యాహ్నం భోజనంలో పురుగులను వేరు చేయకుండా అలాగే వండి పెట్టడంతో కొంత విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం మధ్యాహ్నం భోజనంలో బియ్యమును కడగకుండా, పురుగులను వేరు చేయకుండా అలాగే వండడంతో విద్యార్థులకు వాంతింగ్స్ అయ్యాయని తెలిపారు. కూరగాయలు కడగ కుండా, కూరగాయలల్లో పురుగులు ఉన్న పారేయకుండా విద్యార్థులకు వండి పెడుతున్నరని దాన్ని ఉపాధ్యాయులు కూడా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రధానోపాధ్యా యులు విధులు నిర్వహించకుండా హాజరైనట్లు రిజిస్టర్లో నమోదు అయినట్లు, పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదనీ, ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని విద్యార్థిని తల్లి దండ్రులు అన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం వలన ఈ ఘటన జరిగిందని విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న ఆర్డీవో వెంటనే స్పందించి విచారణ చేపట్టారు.

# జైల్లో రిస్టోరింగ్ యూత్ కార్యక్రమం

**- బాల నేరస్థులకు న్యాయ సహాయం**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 27(తీన్మార్ న్యూస్): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి కార్యదర్శి మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య భువనగిరి సబ్ జైలులో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలు మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు సూచనల మేరకు " రిస్టోరింగ్ యూత్ - జైళ్లలో బాలనేరస్థులను గుర్తించడం & న్యాయ సహాయం అందించడం కోసం పాన్-ఇండియా ప్రచారం-2024 " కార్యాక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తముగా అన్ని జైల్లలో జువెనైల్ ఖైదీలను గుర్తించి, వారి కేసులలో కావాల్సిన న్యాయ సలహా మరియు సహాయం న్యాయ సహాయ న్యాయవాదుల ద్వారా అందించటానికి ఈ క్యాంపైన్ కార్యక్రమం నిర్వహించ బడుతుందని దీనిలో భాగంగ ఈరోజు భువనగిరి సబ్ జైలులో ఈ కార్యక్రమము నిర్వహించబడిందని తెలిపారు. ఈ కాంపెయిన్ కార్యక్రమం ఈనెల 25 నుండి ఫిబ్రవరి 27 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేశం, బి.రాంబాయి, జైలు సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.

# పారిశ్రామికాభివృద్ధి కోసం సమగ్ర మెగా మాస్టర్ ప్లాన్

**- 55 కిమీ మేర మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి**
**- సీఐఐ సదస్సులో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




మల్హార్ రావు : తెలంగాణను 2050 నాటికి పారిశ్రామికంగా గణనీయంగా అభివృద్ధి చేయడానికి గానూ సమగ్ర మెగా మాస్టర్ ప్లాన్ ఆవిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అందులో భాగంగా 55 కిలోమీటర్ల మేర మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధి బాధ్యతలను హైదరాబాద్ మెట్రోపాలిటెన్ డెవలప్మెంట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. ప్రతిపాదిత రివర్ ఫ్రంట్ లో అమ్యూజ్ మెంట్ పార్కులు, జలపాతాలు, వాటర్ స్పోర్ట్స్, వీధి విక్రేత స్థలాలు, వ్యాపార కేంద్రాల వంటి వాటితో పాటు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో షాపింగ్ మాల్స్ కూడా వస్తాయని వివరించారు. ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిద్దాలన్న లక్ష్యంతో మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని చేపడుతున్నామని వివరించారు. దీని వల్ల స్థానికులతో పాటు పర్యాటకులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

సీఐఐ తెలంగాణ హైదరాబాద్ లో నిర్వహించిన మౌలిక సదుపాయాలు మరియు రియల్ ఎస్టేట్ సమ్మిట్ లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రసంగించారు. రివర్ ఫ్రంట్ లో భాగంగా వ్యాపార కేంద్రాలు, షాపింగ్ మాల్స్ ఉండడంతో ఆర్థిక అవకాశాలు పెరుగుతాయని, పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, స్థానికులకు వ్యాపారావకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు. సాంస్కృతిక కార్యకలాపాలకు కూడా స్థలాలను కేటాయించడం వల్ల స్థానిక సంస్కృతికి వైభవం వస్తుందని, వీధి విక్రేతలకు స్థలాల కేటాయింపు ద్వారా వారి జీవనోపాధికి కలుగుతుందని వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టడం వల్ల మెరుగైన నైపుణ్యాలు, వనరులను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కూడా తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, కాబట్టి ఈ ప్రాజెక్టు ద్వారా పర్యావరణానికి మంచి చేస్తుందన్నారు. పారదర్శకంగా ప్రాజెక్టును చేపట్టడానికి అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని చెప్పారు. ఎకో ఫ్రెండ్లీ నిర్మాణం ఉంటుందన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు వల్ల టూరిజం, ఎంటర్ టైన్మెంట్, హాస్పిటాలిటీ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. సంబంధిత రంగాల్లో యువతకు నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునే దిశగా వెళ్తున్నామని చెప్పారు. సమ్మిట్ లో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్, సీఐఐ తెలంగాణ చైర్మన్ సీ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ సాయి డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ద్వారా పరీక్ష ప్యాడ్ల పంపిణీ



రాజాపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చల్లూరు గ్రామంలో ఆలేరు శాసనసభకు నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్య తన బీర్ల ఫౌండేషన్ ద్వారా చల్లూరు గ్రామ విద్యార్థులు విద్యార్థునిలకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచ వీర రెడ్డి, ఎంపీటీసీ కాయత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీసెల్ అధ్యక్షులు బొంత సుధాకర్, టిఆర్ఎస్ మండల నాయకులు శ్యామల జానకి రాములు, నంగునూరి మణి గౌడ్, కొండపాక మధు, సాగ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ సిబ్బంది ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు నిత్యవసర వస్తువుల పంపిణీ



మామునూర్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): శనివారం నాలుగో పటాలము ఏ కాయ్ అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారము లక్ష్మీపురంలో గల న్యూ లైఫ్ సొసైటీ బాలబాలికల అనాథాశ్రమం సందర్శించి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజిరెడ్డి పాల్గొని పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆశ్రమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బందిపాల్గొన్నారు.

# ఉచిత బీమా సౌకర్యాన్ని రైతులకు సద్వినియోగం చేసుకోవాలి: రేగుంట దేవేందర్



కమ్మర్ పల్లి: పెరియో గడ్డి మందు కొనుగోలు పై స్వాల్ కంపెనీ అందిస్తున్న ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని రైతులు సభ్యునియోగం చేసుకోవాలని కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు.

మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద స్వాల్ కంపెనీ వారి పెరియో గడ్డి మందును ఆయన పలువురు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాల్వ్ కంపెనీ పెరియో గడ్డి మందు ఒక లీటర్ బాటిల్ పై రూ. లక్ష ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం రైతులకు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ సదవకశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు మేలు చేసే విధంగా సాల్వ్ కంపెనీవారు కొత్త కొత్త ఉత్పత్తుల తయారుచేసి

రైతులకు అందుబాటులో తీసుకురావడంతో పాటు కొత్త కొత్త పథకాలను రైతులకు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా కేక్ కట్ చేసి, పదిమంది రైతులకు, డైరెక్టర్లకు ఉచిత ప్రమాద భీమ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ వారి ఆధ్వర్యంలో ఫెరియో గడ్డి మందు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం సింగిల్ విండో డైరెక్టర్లు రేంజర్ల మహేందర్, తీగల హరీష్, కొత్తపల్లి అశోక్, బద్దం రాజశేఖర్, ఎనేడ్ల రవీందర్, రైతులు అవారి గంగారెడ్డి, చిలుకూరి సురేష్, అవారి శీను, చిలుకూరు మారుతి, దుంపల శ్రీనివాస్, జిన్న రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆరాధ్య దైవం జాన్ పహాడ్ సైదులు దర్గా




**- ఉర్సు ఉత్సవాలులో పాల్గొన్న రాపోలు నవీన్ కుమార్**

పాలకవీడు, జనవరి 27(తీన్మార్ న్యూస్): పాలకవీడు జానపహాడ్ జాన్ పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలులో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ బహుజనుల ఆరాధ్య దైవం జాన్ పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలులో పాల్గొనడం సంతోషంగా ఉంది అని హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ఈ ఉత్సవాలు అని భక్తులు కొన్ని అసౌకర్యాల వాల్ల చాలా ఇబ్బంది పడుతున్నరు అని దీని మీద ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని జానపహాడ్ సైదన్న కి నిధులు మంజూరు చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్గనైజేంగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్ బాబు, తకెళ్ళనాగార్జున అమరవరపు వెంకటేశ్వర్లు, బొజ్జా పవన్, బచ్చలకూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న అవార్డు అందుకున్న ఉపేందర్ సింగ్



రాజాపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ ఉపేందర్ సింగ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. హెల్పింగ్ హాండ్స్ హైదరాబాదు వారి సౌజన్యంతో వివిధ రంగాలలో సేవలందించి నటువంటి ప్రముఖులకు నంది, సేవా రత్న అవార్డులను బహుమతి ప్రధానం చేశారు. రవీంద్రభారతిలో శనివారం ముఖ్య అతిథులుగా నటి పూర్ణిమ, దైవజ్ఞశర్మ ల చేతుల మీదుగా సేవా రత్న అవార్డును ఠాగూర్ ఉపేందర్ సింగ్ కి అందజేసే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవారత్న అవార్డు ప్రకటించి అందించిన వారికి కృతజ్ఞతలు చెబుతూ మరింత సేవ చేసేందుకు ఈ అవార్డు దోహదపడుతుందన్నారు.

# రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్. వెంకటేశ్వర్లు

**- శనివారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరణ**



రామన్నపేట, జనవరి 27(తీన్మార్ న్యూస్): రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్.వెంకటేశ్వర్లు శనివారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు ఎల్బీ నగర్ సిసిఎస్ లో పని చేసిన ఆయన తాజాగా రామన్నపేట కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేస్తానని, దీనికి ప్రజలు అందరూ సహకరించాలని, కారణం లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు దారి తీసే ప్రయత్నం చేసిన వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రస్తుతం రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ మోతీరాం మల్కాజిగిరి సిసిఎస్ కి బదిలీ పై వెళ్లారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం





కోదాడ జనవరి 27 (తీన్మార్ న్యూస్): అనాధలకు అండదండలు అందించాలని అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన యడవల్లి నరేష్ అన్నారు. శనివారం ఆయన మొదటి పెళ్లి రోజు వేడుకలో భాగంగా కోదాడ పట్టణంలోని శనగల రాధా కృష్ణ అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు. అనంతరం ప్రతి ఒక్కరు అనాధలకు అండగా నిలవాలని కోరారు. వేల రూపాయలు ఖర్చు చేసి చేసుకునే ఫంక్షన్ కు బదులుగా అనాధ పిల్లల ఆకలి తీర్చాలని కోరారు. పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని తాను ఈ కార్యక్రమం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సతీష్, బెల్లంకొండ వెంకటేష్, రెడ్డిమల్ల సతీష్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికులకే రవాణా అవకాశం కల్పించాలి



అంతర్గాం:ఎన్టీపీసీ బూడిద కాలుష్యంతో గత 40 ఏళ్లుగా తాము ఇబ్బందులకు గురవుతున్నామని ఏ రోజు కూడా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని రామగుండం ప్రాంత బూడిద రవాణా లారీల యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు.

మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అంతర్గాం మండలం కుందనపల్లిలోని ఎన్టీపీసీ బూడిద చెరువుల వద్ద బూడిద రవాణా లారీలను అడ్డుకున్నారు.

గత కొంతకాలంగా ఎన్టీపీసీ అధికారులు స్థానికేతరులకు బూడిద రవాణా పనులు అప్పగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫ్లైయాష్ రవాణా చేపడ్తున్న గుత్తేదారులు తమకు లోడింగ్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. బాటమ్ యాష్ టెండర్లలో స్థానికేతరులకు అవకాశం ఇవ్వొద్దన్నారు. స్థానిక 150 మంది లారీల యాజమానులకు సొసైటీల ద్వారా రవాణా అప్పగించాలని డిమాండ్ చేశారు. లారీల యాజమానుల తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని ఎన్టీపీసీ అధికారులు చెప్పారు.

## రెండు పడక గదుల ఇళ్ల

# పంపిణీ తీరుపై విమర్శల వెల్లువ



గంభీరావుపేట : మండల కేంద్రంలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అర్హులకు ఇవ్వలేదంటూ ఇప్పటికీ దరఖాస్తుదారులు రోడ్లపై నిరసన తెలుపుతున్నారు. మరోవైపు కొందరు ఖాళీగా ఉన్న ఇళ్లను ఆక్రమించుకున్నా పట్టించుకున్న నాథుడు లేడు. అధికారులు విచారణ చేపట్టి నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలని కోరుతున్నా స్పందన లేకపోవడంతో అర్జీదారులు ఆందోళన చెందుతున్నారు. గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో రెండు పడక గదుల ఇళ్లు 272 నిర్మించారు. బీసీ కాలనీలో 168, ఎస్సీ కాలనీలో 104 ఇళ్లను కట్టారు. నిజమైన అర్హులను ఎంపిక చేయాలని దాదాపు నాలుగైదు సార్లు గ్రామ సభలు నిర్వహించారు. మొదటి జాబితాలో ఉన్న పేర్లు రెండో జాబితాలో లేవు. రెండో జాబితాలో ఉన్న పేర్లు మూడో జాబితాలో లేకపోవడంతో దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు ఆందోళన చెందారు. గ్రామ సభల్లో అర్హుల జాబితా ప్రకటించకపోవడం, గ్రామ పంచాయతీలో పెట్టకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరించిన తీరును పేదలు తప్పుబడుతున్నారు. ఇటువంటి గందరగోళం మధ్యనే అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సెప్టెంబర్ 28న రెండు పడక గదుల ఇళ్లను ప్రారంభించారు. బీసీ కాలనీలో 168 ఇళ్లకు గాను 130 మందికి మాత్రమే కేటాయించారు. వారికి ఇంటి పత్రాలను సైతం అందజేశారు. అప్పటికే చాలా మంది తమకు ఇళ్లు రాలేదని, భూములు, ఇళ్లు ఉన్న వారికే కేటాయించారని ఆందోళన చేపట్టారు. దీంతో రెండో విడతలో కేటాయిస్తామంటూ అధికారులు వారికి నచ్చజెప్పినా వినలేదు. రెండు, మూడు రోజులు దరఖాస్తుదారులు ఆందోళన చేశారు. నేతలు, అధికారుల నుంచి స్పందన లేదు. మరోవైపు ఖాళీగా ఉన్న 38 ఇళ్లను కొందరు ఆక్రమించి అందులో ఉంటున్నారు. పోలీసులు వెళ్లి ఖాళీ చేయించే ప్రయత్నం చేశారు. దీంతో వారు వాగ్వాదానికి దిగారు. అనర్హులకు ఇచ్చారని, మేము అర్హులమని తెలిపి ఖాళీ చేసేదిలేదని తెలియజేయడంతో వారు వెళ్లిపోయారు. ఎన్నికల సమయం కావడంతో అధికారులు కూడా పెద్దగా పట్టించుకోలేదు. కొందరు వార్డు సభ్యులు, నాయకులు డబ్బులు తీసుకుని అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపణలు వచ్చాయి. దీంతో స్పందించిన గ్రామ పంచాయతీ సర్పంచి కటకం శ్రీధర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇళ్ల పంపిణీపై విచారణ చేసి ఇచ్చిన వారిలో అనర్హులుంటే తొలగించి అర్హులకు న్యాయం చేయాలని అందులో విజ్ఞప్తి చేశారు. అప్పటికే ఎన్నికల కోడ్ రావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు అటు వైపు వెళ్లలేదు. ఎలాంటి విచారణ జరపలేదు. గ్రామంలో చాలా మంది నిరుపేదలు ఇళ్లు లేక ఏళ్ల తరబడి కిరాయి ఇళ్లలో ఉంటున్నారు. అద్దె కట్టేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఎన్నికలు ముగిసినా ప్రభుత్వ ఇళ్లలోకి అక్రమంగా చొరబడిన వారిపై ఇంత వరకు చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టి నిజమైన అర్హులకు కేటాయించాలని కోరుతున్నారు.

నాకు ఇల్లు లేదు. దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి కిరాయికి ఉంటున్నాను. నా భర్త 17 సంవత్సరాల క్రితం మరణించాడు. కూతుళ్లకు పెళ్లి చేశాను. ఒక్క కొడుకు, నేను ఉంటున్నాం. చాలా దీనావస్థలో ఉన్నాం. కిరాయి కట్టడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి. రెండు సార్లు జాబితాలో పేరు వచ్చింది. తుది జాబితాలో నా పేరు తొలగించారు. నాకు న్యాయం చేయాలి.

# ప్రజాపాలన వివరాల నమోదులో ఆలస్యం

## - ఇద్దరు అధికారులకు షోకాజ్ నోటీసులు



కరీంనగర్: ప్రజాపాలన కార్యక్రమాన్ని తేలిగ్గా తీసుకునే అధికారులపై జిల్లా కలెక్టరు కన్నెర్ర జేస్తున్నారు. వివరాల నమోదు విషయంలో నిర్లక్ష్యాన్ని చూపించారని ఇద్దరు అధికారులకు షోకాజ్ నోటీసులను జారీ చేయించారు. జమ్మికుంట పురపాలిక ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లావిద్యాధికారి జనార్దన్‌రావుతోపాటు అక్కడి పురపాలిక కమిషనర్ శ్రీనివాస్‌లకు తాఖీదులు అందించారు. నోటీసు చేతికందిన 24 గంటల్లోపు వివరణ ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. ప్రజాపాలన అర్జీల వివరాల కంప్యూటరీకరణ విషయంలో ఇక్కడ పర్యవేక్షణ కొరవడటంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. అన్ని చోట్ల ప్రక్రియ ప్రారంభించినా ఇక్కడ పట్టించుకోలేదనే ఉద్దేశంతో ఈ తాఖీదు అందించారు. ఈ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగాన్ని కలెక్టరు మరింత అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ఆదర్శంగా కొనసాగించాలనే పంథాలో పాలనాధికారి పమేలా సత్పతి ప్రత్యేక దృష్టి సారించారు. లోటుపాట్లు రాకుండా చూసుకోవడంతోపాటు ప్రతి ఒక్కరు శ్రద్ధపెట్టి పని చేయాలనే హుకుం జారీ చేశారు. లబ్ధిదారుల వివరాలను వారు పత్రాల్లో పేర్కొన్న విధంగానే కంప్యూటరీకరణ చేసే విధంగా పర్యవేక్షణ పెంచుతున్నారు. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లను ఈ సేవలకు వినియోగిస్తుండగా.. మండలాల్లో మాత్రం కంప్యూటర్ కేంద్రాల్లో పని చేస్తున్న వారితోపాటు పట్టున్న వారిని తాత్కాలిక సేవలకు ఉపయోగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 313 గ్రామ పంచాయతీల్లో గ్యారంటీలకు సంబంధించి 2,14,206 అర్జీలు అందాయి. గ్యారంటీలు కాకుండా ఇతర సమస్యలు, రేషన్‌కార్డుల కోసం కలిపి 32,099 ఇచ్చారు. మొత్తంగా 3,54,099 పత్రాలకు సంబంధించి వివరాల్ని పొందుపర్చాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా 20 చోట్ల డాటా ఎంట్రీని చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో చోట తక్కువలో తక్కువగా కనీసం 10 మంది సేవలను వాడుతున్నారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయాలంటే సగటున రోజుకు 50 వేల అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కొన్నిచోట్ల డాటా ఎంట్రీ ఆపరేటర్ల కోసం అధికారులు అన్వేషిస్తున్నారు. ఒక్కో దరఖాస్తును ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి 6-10 నిమిషాల వ్యవధి పడుతోంది. ప్రజాపాలన కార్యక్రమం, వానాకాలం, యాసంగి 2022-23 మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సోమవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా అధికారులతో వీసీ నిర్వహించారు. ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను పొరపాట్లకు తావులేకుండా, వేగంగా నమోదు చేయాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు పాలనాధికారులు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

# పనుల్లో జాప్యం.. నగరవాసులకు శాపం




కరీంనగర్ :కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో ముఖ్యమంత్రి హామీ(సీఎంఏ) రూ.132 కోట్లతో చేపట్టే నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులు మూడు నెలల కిందట ప్రారంభించారు. ఒక్కో డివిజన్‌లో నాలుగైదు రోడ్లు, మురుగునీటి కాల్వలు, తాగునీటి పైపులైన్లు ఉండటంతో అందులో సగం మేర పూర్తి చేశారు. మిగతావి చేసేందుకు తవ్వి వదిలేయడం, ఆ తర్వాత అధికారులు సైతం ఒత్తిడి పెంచకపోవడంతో నిర్లక్ష్యం మొదలైంది. ఆయా డివిజన్ల కార్పొరేటర్లకు ప్రజలు ఫిర్యాదు చేస్తుండగా గుత్తేదారు ఆ వైపు కన్నెత్తి చూడటంలేదని అంటున్నారు. నగరంలోని కట్టరాంపూర్, కోతిరాంపూర్, లక్ష్మీనగర్, రేకుర్తి, అశోక్‌నగర్, జాఫ్రీ రోడ్డు, కమాన్ రోడ్డు, మంకమ్మతోట, భాగ్యనగర్, కిసాన్‌నగర్, తీగలగుట్టపల్లి, విద్యానగర్, కాపువాడ తదితర ప్రాంతాల్లో రోడ్లు, మురుగునీటి కాల్వలు, తాగునీటి పైపులైన్ల పనుల కోసం తవ్వారు. సగం మేర పూర్తి చేయగా మిగతావి చేయకుండా వదిలేశారు. కొన్ని చోట్ల అడ్డంకులు ఉండగా మిగతా ప్రాంతాల్లో నత్తనడకన సాగుతున్నాయి. వంకర టింకరగా మురుగుకాల్వలు నిర్మించినా పరిశీలించడం లేదనే అభిప్రాయముంది. నిత్యం రద్దీగా ఉండే వీధులు, దుకాణాల సముదాయాలు ఉన్న ప్రాంతాల్లో కాల్వలు, రోడ్లు నిర్మించకుండా వదిలేశారు. వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. మురుగు ఇళ్ల ముందు నిలిచి ఉండటంతో వాసన, దోమల బెడద భరించలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి పనులు సాగుతుండగా కనీసం అధికారులు చూసీ చూడనట్లుగా ఉంటున్నారు. ఆ పనులు ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియని గందరగోళం నెలకొంది. సంబంధిత ప్రాంతాల ఇంజినీరింగ్ అధికారులు సైతం దాటేసే ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా మేయర్, ఉన్నతాధికారులు స్పందించి పనుల్లో వేగం పెరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే జాఫ్రీ రోడ్డులో మురుగుకాల్వ నిర్మించేందుకు రెండు నెలల కిందట తవ్వారు.. ఒక వైపు పనులు పూర్తి చేయగా మరో వైపు తవ్వి వదిలేశారు. ఇళ్లల్లోకి, దుకాణాలకు వెళ్లలేని పరిస్థితి ఆ ప్రాంతం వారిది. మురుగు వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నారు.

# బిల్లులు అందక..మెనూ అమలుకాక!



మెట్‌పల్లి : సకాలంలో బిల్లులు అందకపోవడం.. పెరిగిన నిత్యావసర సరకులు, కూరగాయల ధరలతో జిల్లాలోని పాఠశాలల్లో వంట నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడంలో విఫలమవుతున్నారు. వారానికి మూడు రోజులు కోడిగుడ్లను అందించాల్సి ఉంది. ఇటీవల మార్కెట్లో కోడిగుడ్డు ధర రూ.7కు పెరిగింది. ప్రభుత్వం నిర్వాహకులకు రూ.5 మాత్రమే చెల్లిస్తుండడంతో ఆర్థిక భారంతో కొంత మంది వారానికి ఒకటి, రెండుసార్లు మాత్రమే పెడుతున్నారు. ప్రభుత్వం 1-5వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.5.45, 6-10వ తరగతి వరకు రూ.8.17 చెల్లిస్తుంది. నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలవుతున్నామని, ఆగస్టు నుంచి ఇప్పటి వరకు బిల్లులు, వేతనాలు రావాల్సి ఉందని వంట కార్మికులు వాపోతున్నారు. పలు చోట్ల గదులు లేక ఆరుబయట వంట చేస్తుండడంతో వర్షాకాలంలో ఇక్కట్లు తప్పడం లేదు. జిల్లాలోని పలు మండలాల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరుపైబృందం పరిశీలించింది. మెనూ ప్రకారం ఆకుకూర పప్పు, మిక్స్‌డ్ కూరగా యలువడ్డించాల్సి ఉండగా, పలు చోట్ల అమలు కాలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ పెంచి మెనూ అమలయ్యే లా చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల శాసనసభ ఎన్నికల మూలంగా బకాయిలు, వేతనాల చెల్లింపులో ఆలస్యమైంది. మార్కెట్‌లో కోడిగుడ్డు ధర పెరిగింది వాస్తవమే. ఈ విషయంలో ప్రభుత్వమే నిర్ణయం తీసు కోవాల్సి ఉంటుంది. ఆగస్టు నుంచి బకాయిలు, వేతనాలు రావాల్సి ఉంది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పు చేసి వంట చేస్తున్నాం. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్కో విద్యార్థికి చెల్లిస్తున్న ధర పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా స్పందన లేదు. కోడిగుడ్డుకు రూ.5 చెల్లిస్తే మార్కెట్లో రూ.7కు కొనాల్సి వస్తోంది.

# వృథా జలాలకు అడ్డుకట్ట



సారంగాపూర్ : గోదావరి నదిలో వృథా జలాలకు అడ్డుకట్ట వేసేందుకు బ్యారేజీల నిర్మాణంపై అధికారులు సర్వే చేపడుతున్నారు. రాయికల్, బీర్‌పూర్, ధర్మపురి మండలాల్లో గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు ఏటా వేసవిలో గోదావరిలో నీటి ఎద్దడితో పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇటీవల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి గోదావరి తీరంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి తక్కువ వ్యయంతో ఎక్కువ నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉన్న ప్రాంతాల్లో గోదావరి నదిపై బ్యారేజీల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు అనుగుణంగా గోదావరి తీర ప్రాంతంలో బ్యారేజీ నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు సర్వే పనులు చేపట్టి ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. గోదావరి నీటి నిలువ చేసుకున్నట్లయితే ఇక్కడి ప్రాంతానికి అనువుగా ఉండడమే కాకుండా అవతలివైపు మంచిర్యాల జిల్లా రైతులకు కూడా సాగునీటి సమస్య పరిష్కారం కానుంది. సారంగాపూర్ మండల కేంద్రంలోని చింతల చెరువులోకి నేరుగా డీ-53 ప్రధాన కాలువ ద్వారా ఎస్సారెస్పీ నీటిని నింపేందుకు అధికారులు సర్వే నిర్వహించారు. దీనికి పెంబట్ల నుంచి నేరుగా కిలోమీటర్ ద్వారా అటవీ ప్రాంతం నుంచి కాలువ తవ్వాల్సి ఉంటుంది. అంతేకాకుండా చెరువు కట్ట మరమ్మతు, పూడికతీత, ఎత్తు పెంచినట్లయితే దీని ద్వారా సారంగాపూర్‌తోపాటు బట్టపల్లి, పోతారం, నేరెళ్ల గ్రామాల రైతులకు సాగు నీటి సమస్య తీరనుంది. గోదావరి నదిపై రెండు బ్యారేజీల నిర్మాణం చేపడితే 3 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలి



సారంగాపూర్,: నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండి, సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందించాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, డయల్ 100కు తక్షణ స్పందించి, సంఘటనా స్థలానికి చేరుకోవాలని, ప్రత్యేక పోలీసులు, పెట్రోలింగ్ వాహనం నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సీఐ అరీఫ్ అలీ, ఎస్ఐ తిరుపతి, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు. జిల్లాలో మహిళలు, యువతుల రక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరం జిల్లాలో షీబృందాలు కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, యాంటిహ్యూమెన్ ట్రాఫికింగ్‌పై 198 అవగాహన సదస్సులు నిర్వహించి సుమారు 25 వేల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలమన్నారు. షీబృందం ద్వారా 30 ఫిర్యాదులు రాగా 12 ఎఫ్ఐఆర్‌లు చేసి 18 పిట్టీ కేసులు నమోదు చేశామని 12 బాల్యవివాహాలను అడ్డుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 74 హాట్‌స్పాట్లు గుర్తించి మఫ్టీలో పోలీసుల నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా షీబృందం నంబర్ 87126 70783, పోలీస్ వాట్సాప్ ఫిర్యాదుల నంబర్ 93469 87153 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనదారు లు గడువులోగా చెల్లించాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దృష్టి సారిస్తే సుందరవనం



కొత్తగూడెం:ఇది మణుగూరు పట్టణంలోని నాయుడుకుంట చెరువు. గుత్తేదారు సుందరీకరణ పనులు దాదాపు పూర్తి చేసినా పురపాలిక వీధుల నుంచి వచ్చే మురుగు చేరుతుండటంతో జలాశయ పరిసరాలు దుర్గంధభరితంగా మారాయి. స్థానికులెవరూ అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. నీటిలో గుర్రపు డెక్కల్నీ తొలగించకపోవడంతో చెరువు అందాలు కనుమరుగవుతున్నాయి. రూ.కోట్లు ఖర్చు చేసినా ప్రయోజనం కరవు. ఇది చుంచుపల్లి మండలంలోని చింతల చెరువు. 2016లో 'మిషన్ కాకతీయ' రెండో దశలో రూ.2.5 కోట్లు మంజూరు చేశారు. తర్వాత రూ.1.18 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. తొలినాళ్లలో పనులు వేగంగా సాగినా ఆ తర్వాత నిలిపేశారు. చెరువు చుట్టూ నిర్మించిన కాల్వలు ఎత్తుపల్లాలుగా ఉండడంతో మురుగు నిల్వ ఉంటోంది. విషసర్పాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఉరుకులు పరుగుల జీవితంతో పుర వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం రూ.5 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పిల్లలు, పెద్దలు సెలవు రోజుల్లో సేదతీరేలా చెరువుల సుందరీకరణ పనులు ప్రారంభించారు. ఉభయ జిల్లాల్లో ఒక్క భద్రాచలం మినహా అన్ని నియోజకవర్గాల్లో అనువైన చెరువులను గుర్తించి వాటి అభివృద్ధికి నిధులను కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పటివరకు మధిరలోని మధిర-అంబారుపేట పెద్ద చెరువు, వైరా రిజర్వాయర్ల సుందరీకరణ మాత్రమే పూర్తిచేసి మినీ ట్యాంక్‌బండ్‌లుగా తీర్చిదిద్దారు. మిగిలిన చోట్ల పనులను మధ్యలోనే వదిలేశారు.

# అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపుదాం



గుంతకల్లు, :అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం చాలా ఉందని శాసనమండలి మాజీ అధ్యక్షుడు, తెదేపా మైనార్టీ నాయకుడు షరీఫ్ పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణం పోర్టర్‌లైన్‌లోని షాదీఖానాలో ముస్లింల ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నో రకాలుగా ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టారని దుయ్యబట్టారు. గత తెదేపా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం చేపట్టిన అన్ని కార్యక్రమాలను రద్దు చేసి అన్యాయం చేశారని విమర్శించారు. తాను మైనార్టీల కోసం పాటుపడుతున్నానని ముఖ్యమంత్రిచెప్పే మాటలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని కోరారు. ముఖ్యమంత్రి తన మాయమాటలతో ముస్లింలను వంచనకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. మైనార్టీలు నిజాలను గుర్తించి తెదేపాకు అండగా నిలవాలని కోరారు. అనంతరం తెదేపా హయాంలో పూర్తి చేసిన, ఇప్పటికీతరగతులు ప్రారంభంకాని ఉర్దూ మహిళల జూనియర్ కళాశాల భవనాలను, అర్ధాంతరంగా ఆగిన మైనార్టీ బాలికల ఆశ్రమ పాఠశాల నిర్మాణాన్ని, ఆర్డీఓ కార్యాలయం నిర్వహిస్తున్న మైనార్టీ బాలుర వసతి గదులనుషరీఫ్ పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్,అత్తార్ చాంద్‌బాషా, రాష్ట్ర కోఆర్డినేటర్ షేక్షావలి, తెదేపా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సాలార్‌బాషా, రాష్ట్ర ప్రతినిధి పర్వీన్‌తాజ్, నాయకులు గౌస్‌మోద్దీన్, గౌస్‌పీరా, అబ్దుల్ జిలాన్, మహమ్మద్ షరీఫ్, పవన్‌గౌడ్, హరినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు జారీ



అనంతపురం: 'పది రోజుల్లో విధుల్లో చేరాలి. లేదంటే మీ ఉద్యోగాన్ని తొలగిస్తాం' అంటూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 9,294 మంది అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 'ఎస్మా' ద్వారా ఈ నోటీసులు జారీ చేస్తున్నారు. తాఖీదులు అందుకోనున్న వారిలో అనంత జిల్లాలో 4,301 మంది, శ్రీసత్యసాయి జిల్లాలో 4,993 మంది చొప్పున ఉన్నారు. ఇప్పటిదాకా ఈ రెండు జిల్లాల్లో 118 మంది విధుల్లో చేరారు. రెండు జిల్లాల్లో మొత్తం 5,126 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే అనంతలో 2,302, శ్రీసత్యసాయి జిల్లాలో 2,824 కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 9,412 మంది సిబ్బంది పని చేస్తున్నారు. వీరిలో మొత్తం 9294 మందికి నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటిదాకా ఏ శాఖలోనూ లేని విధంగా నాలుగు పేజీలతో తాఖీదు తయారీ చేయడం విశేషం. ఇందులో ఎనిమిది జీవోలను పొందుపరిచారు. గత నెల 12న సమ్మెలోకి వెళ్లన రోజు నుంచి లెక్కించి ఈ నెల 8 దాకా కటాఫ్‌గా తీసుకుని మొత్తం 28 రోజులు సమ్మెలో ఉన్నారంటూ పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రం కంటే ఎక్కువ వేతనం ఇస్తున్నామని ఉదహరించారు. అక్కడ కార్యకర్తకు రూ.10 వేలు, ఆయాలకు రూ.5,500 మాత్రమే ఇస్తున్నారని నమోదు చేశారు. మన రాష్ట్రంలో కార్యకర్తకు రూ.11,500, ఆయా, మినీ కార్యకర్తలకు రూ.7 వేలు ప్రకారం ఇస్తున్నామని చెప్పుకొన్నారు. చీరెలు, మొబైల్ ఫోన్లను ఇచ్చామని కూడా చెప్పడం విశేషం. నోటీసుల జారీపై అనంత, శ్రీసత్యసాయి జిల్లాల పీడీలు శ్రీదేవి, లక్ష్మీకుమారి ఆయా ప్రాంతాల సీడీపీఓలతో చరవాణి సమీక్ష జరిపి తాఖీదులు పంపాలని ఆదేశించారు. అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపుతున్నారు. నాలుగు పేజీల నోటీసును.. నాలుగు సెట్ల కాపీలను తీస్తున్నారు. కేంద్రానికి, సిబ్బంది ఇంటికి అతికించడం, మరొకటి రిజిస్టర్ పోస్టు చేస్తున్నారు. మరొకటి కార్యాలయ కాపీగా ఉంచుతున్నారు. ఒకేసారి రిజిస్టర్ పోస్టు అధిక సంఖ్యలో తీసుకోడానికి పోస్టల్ సిబ్బంది ససేమిరా అంటున్నారు. ఒక ప్రాజెక్టు పరిధిలో ఒకేసారి 30 మందికి నోటీసులు రిజిస్టర్ చేయడానికి వెళితే పోస్టల్ ఉద్యోగి వెనక్కి పంపారు. పది కంటే ఎక్కువ తీసుకోమని తెగేసి చెప్పారు. దీన్నిబట్టి రిజిస్టర్ పోస్టు చేయడానికే వారం రోజులకుపైగా పట్టనుంది. ఈనెల 19లోపు నోటీసులకు సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ గడువు లోపు విధుల్లో చేరకపోతే 20వ తేదీన ఉద్యోగం నుంచి తొలగిస్తారు. రిజిస్టర్ పోస్టు పంపాలన్నా, సిబ్బంది ఇళ్లకు అతికించాలన్నా సీడీపీఓ, సూపర్ వైజర్లకు తలనొప్పిగా మారింది. కేంద్రాల గోడలకు సులువుగా అతికిస్తారు. కార్యకర్త, ఆయాలు ఎక్కడ నివాసం ఉన్నారో చిరునామా తెలీదు. న్యాయపర చిక్కులు లేకుండా ఉండాలంటే విధిగా సిబ్బందికి నోటీసులు చేరాలి. రిజిస్టర్ పోస్టు చేరడానికి కూడా చిరునామాలు తెలియవు. ఎలా చేయాలో దిక్కుతోచక సీడీపీఓలు తలపట్టుకున్నారు.

# పట్టువీడని అంగన్‌వాడీలు



అనంతపురం: 'ఎస్మా' చట్టంతో బెదిరించినా అంగన్‌వాడీలు పట్టువీడలేదు. విధుల్లో చేరే ప్రసక్తే లేదని తెగేసి చెప్పేశారు. ఎక్కడికక్కడ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కనీస వేతనం, గ్రాట్యుటీ ఇచ్చేదాకా నిరవధిక సమ్మెను విరమించేది లేదంటూ భీష్మించారు. పదకొండు డిమాండ్ల సాధన కోసం గత నెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. వీరి సమ్మె 28 రోజులైంది. మొదటి నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం మేకపోతు గంభీరాన్ని ప్రదర్శిస్తోంది. అంగన్‌వాడీల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రథమంగా 'ఎస్మా' అస్త్రాన్ని తెరపైకి తీసుకొచ్చింది. జీవో 2 ఆధారంగా వైకాపా ప్రభుత్వం ఈనెల 6న ప్రయోగించినా ఆశించిన ఫలితం ఒనగూరలేదు. ఉద్యోగం నుంచి తొలగిస్తామంటూ పరోక్ష బెదిరింపులకు పాల్పడినా అంగన్‌వాడీలు బేఖాతరు చేస్తున్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో అక్కడక్కడ అతికొద్ది మంది సిబ్బంది విధుల్లో చేరినా... అత్యధిక శాతం మంది మాత్రం సమస్యలు తీరేదాకా సమ్మె నుంచి వెనక్కి తగ్గేది లేదని చెప్పేశారు. మరో వైపు.. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి కలెక్టర్, జేసీ, పీడీలతో వీక్షణ సమీక్ష నిర్వహించారు. విధుల్లో చేరనివారికి వ్యక్తిగత తాఖీదులు ఇవ్వాలంటూ నిర్దేశించారు. కలెక్టర్ల ఆమోదం తీసుకుని ఒకటి రెండు రోజుల్లో తాఖీదులు జారీ చేయాలంటూ సూచించారు. విధుల్లో చేరడానికి పదిరోజులు గడువు ఇవ్వనున్నారు. ఈలోపు విధుల్లో చేరకపోతే ఉద్యోగం నుంచి తొలగించాలన్న దిశగా చర్యలకు ఉపక్రమించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈనెల 6న ఎస్మా చట్టాన్ని ప్రయోగించారు.డెడ్‌లైన్‌గా విధించారు. కొంత మంది భయపడి ఆగమేఘాలపై సోమవారం విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. అనంత, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో 116 మంది విధుల్లో చేరినట్లు రెండు జిల్లాల పీడీలు శ్రీదేవి, లక్ష్మీకుమారి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాలవారీగా తరచి చూస్తే.. అనంత జిల్లాలో 78 మంది చేరగా.. వీరిలో 42 మంది కార్యకర్తలు, 36 మంది ఆయాలు ఉన్నారు. ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే... అనంత అర్బన్‌లో ఇద్దరు, గ్రామీణ ప్రాజెక్టులో ఐదుగురు, కళ్యాణదుర్గంలో ఇద్దరు, కణేకల్లులో 25 మంది, తాడిపత్రిలో నలుగురు, ఉరవకొండలో 40 మంది చొప్పున ఉన్నారు. కణేకల్లు, ఉరవకొండలో మొదటి నుంచి సమ్మెలోకి రానివారు 43 మంది ఉన్నారు. ఇక శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో 38 మంది ఉండగా.. వీరిలో కార్యకర్తలు 18, ఆయాలు 18, మినీ కార్యకర్త ఇద్దరు ప్రకారం ఉన్నారు. ప్రాజెక్టుల వారీగా చూస్తే.. కదిరిలో 13, హిందూపురంలో ఒకరు, సోమందేపల్లిలో పది, సీకేపల్లిలో ఇద్దరు, పుట్టపర్తిలో 12 మంది ప్రకారం ఉన్నట్లు ఆయా జిల్లాల పీడీలు ప్రభుత్వానికి నివేదిక పంపించారు.

# వైకాపా నాయకుల తీరుపై దివ్యాంగురాలి ధర్నా



ఉరవకొండ, :తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని గ్రామస్థాయి వైకాపా నాయకుడు ఆక్రమించారంటూ దివ్యాంగురాలు విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగింది. బాధితురాలు తెలిపిన వివరాలిలా.. విడపనకల్లు మండలం కరకముక్కల గ్రామానికి చెందిన ఎర్రమ్మ దివ్యాంగురాలు. ఈమె తండ్రి సుంకన్న కొన్నేళ్ల కిందట మృతి చెందగా, ఆమె తల్లి తిప్పమ్మతో కలిసి జీవిస్తోంది. గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. అందులో కొంత స్థలం ఖాళీగా ఉండగా 1.5 సెంట్ల స్థలాన్ని బాధితురాలి తండ్రికి కాలనీ పెద్దలు కేటాయించారు. 30 ఏళ్ల కిందట నుంచి ఆ స్థలం బాధితురాలి కుటుంబం స్వాధీనంలోనే ఉంది. దానిలో గుడిసె వేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, వైకాపా నాయకుడు ఈరన్న దృష్టి పడింది. తమ నాయకులు, గ్రామ వాలంటీరైనా తన తమ్ముడు వీరేశ్ అండతో స్థలం ఆక్రమించుకుని పట్టా సైతం సృష్టించుకున్నారు. రెండు రోజుల నుంచి బండలు పాతుకుంటున్నారు.

ఆ స్థలం తమదని బాధితురాలు, తల్లి వారికి చెప్పినా వినలేదు. దీంతో మంగళవారం సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి బాధితురాలు, ఆమె తల్లి విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వైకాపా నాయకులపై చర్యలు తీసుకుని, తమ స్థలాన్ని రక్షించాలని కన్నీటి పర్యంతమయ్యారు.

తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది విషయాన్ని ఆమె దృష్టికి తీసుకుపోతామని బాధితులకు చెప్పారు. దివ్యాంగురాలి స్థలాని వైకాపా నాయకులు ఆక్రమించడం దుర్మార్గమైందని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నరాయుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి ఎర్రిస్వామి ఆరోపించారు.

# పోషకాహారం.. కొరవడిన ప్రత్యామ్నాయం



పుట్టపర్తి,:డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెకు దిగడంతో కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో పోషకాహారం అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి, రెండు రోజులు ఇతరులతో కేంద్రాలు నడిపించారే తప్ప మళ్లీ వాటి తలుపులు తీసిన దాఖలాలు లేవు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పోషకాహార పంపిణీ జరగడం లేదు. కొన్నిచోట్ల తాళాలు తీయడమే తప్ప ఇతర కార్యకలాపాలు నిర్వహించడం లేదు. ప్రధానంగా చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈనెల ఇంతవరకు కేంద్రాలకు పోషకాహారం కిట్లు కూడా చేరలేదు. ఫలితంగా లబ్ధిదారులు కేంద్రాలకు రావట్లేదు. జిల్లాలో గత నెల 12 నుంచి అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్లారు. నాటి నుంచి ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టక కేంద్రాల నిర్వహణ గాలికి వదిలేసింది.శ్రీసత్యసాయి జిల్లాలో చిన్నారులకు భోజనం వండి పెట్టడం లేదు. సరకులు పంపిణీ లబ్ధిదారులకు జరగలేదు. పిల్లలు ఆటపాటలతో చదువులకు సైతం దూరమవుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు పాఠశాలల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందుతోందని చెబుతున్నా, కేంద్రాలకు వచ్చేవారు కనిపించడం లేదు. ఇటీవల అంగన్‌వాడీ సిబ్బంది విధుల్లోకి చేరాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించింది. అంగన్‌వాడీలు రాజీ పడకుండా సమ్మెను కొనసాగిస్తున్నారు. అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్నారు. కానీ, కేంద్రాలకు ప్రభుత్వం నుంచి గుడ్లు సరఫరా కాకపోవడంతో అక్కడ విధుల్లో ఉన్న సచివాలయ సిబ్బంది బాలింతలు, గర్భిణులకు కోడీగుడ్లు లేవని చెబుతున్నారు. దీంతో నిరాశతో కేంద్రాల వద్దకు వచ్చి వెళ్తున్నారు. అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్లారని, ఇతర ఉద్యోగులు, సిబ్బందితో గుడ్లు పంపిణీ, నిర్వహణ సక్రమంగా ఉండదనే, సాకుతో ప్రభుత్వం సరఫరా నిలిపివేసిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. సమ్మె కారణంగా నిలిచిపోయిన కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు రోజూ కొంత సమయం తాళాలు తీసి ఉంచాలని ఆదేశాలు వచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు కేంద్రాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. లబ్ధిదారులకు సరకుల పంపిణీ కాగితాలకే పరిమితమైంది.

# పుట్టపర్తి వైకాపాలో అసమ్మతి రాగం



కదిరి:పుట్టపర్తి నియోజకవర్గంలో అధికార పార్టీలోనే ప్రతిపక్షం ఏర్పాటైనట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో వైకాపా అధిష్ఠానం అభ్యర్థుల మార్పునకు సూచికగా శ్రీసత్యసాయి జిల్లాలోనూ ఆయా నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ జాబితాలో పుట్టపర్తికి ఎవరినీ ఇన్‌ఛార్జిగా సూచించలేదు. దీంతో వచ్చే ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి శ్రీధర్‌రెడ్డేనని చర్చసాగుతోంది. నియోజకవర్గ టికెట్ విషయంలో దుద్దుకుంటకు వ్యతిరేకంగా ఇంద్రజిత్తురెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, డాక్టరు నాగేంద్రకుమార్‌రెడ్డి, లోచర్ల విజయభాస్కర్‌రెడ్డిలు ఉన్నారు. రాజకీయ పార్టీల్లో వ్యతిరేక వర్గం, ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని అధిష్ఠానాన్ని అభ్యర్థించటం సర్వ సాధారణం. కానీ, 'సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి కాకుండా టికెట్ తమలో ఎవరికైనా ఇవ్వండి.. ఎన్నికల్లో గెలిచి చూపిస్తాం. అభ్యర్థిని మార్చకపోత్తే పరిస్థితులు మరోలా ఉంటాయి.' అని ఆశావహులైన నాయకులు హెచ్చరికలు పంపుతున్నారు. ప్రస్తుతం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం పర్యటనలో ఉన్నారు. దీంతో పుట్టపర్తి నాయకులు ఆయనను కలిసి అసమ్మతి గళం వినిపించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. కదిరిలోని మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డిని ఆ నలుగురు నాయకులు కలిసి గంటపాటు సమాలోచన చేశారు. హిందూపురంలో ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసేందుకు రమ్మని పిలవటానికి వచ్చినట్లు తెలిసింది. కడపల రాననడంతో తమలో ఎవరికి టికెట్ ఇచ్చినా సహకరించాలని కోరినట్లు సమాచారం. అప్పటికి ఎవరు, ఎక్కడ ఉంటారో చూద్దామని కడపల చెప్పినట్లు తెలిసింది. కడపల ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.

# వాతావరణ మార్పులతో దిగుబడి పతనం



కనగానపల్లి :ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు రైతులు విశ్వప్రయత్నం చేస్తున్నా.. ఫలితం కనిపించడం లేదు. పంట చేతికందే సమయానికి అతివృష్టి, అనావృష్టి కారణంగా చేతికందకుండాపోతోంది. రైతులకు ఎటూచూసినా కష్టాలు, నష్టాలు తప్పడం లేదు. పదేళ్ల కాలం నుంచి ఇదే పరిస్థితి నెలకొనడం వల్ల కనీసం పెట్టుబడులూ దక్కని పరిస్థితి. ఈ ఏడు వర్షాల లేమి కారణంగా వేరుసెనగతోపాటు కంది పంట రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. గత ఏడాది కంది పంట వేసిన రైతులు నష్టపోయారు. ఈ ఏడాది తమను గట్టెక్కిస్తాయన్న కొండంత ఆశతో మెట్ట భూమిలో కంది పంటను సాగు చేయగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో పాటు చీడపీడలు వెంటాడటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రైతులు అధికశాతం మంది వర్షాలను నమ్ముకుని పంటలు సాగు చేస్తున్నారు. ఈ ఏడు ఖరీఫ్‌లో వర్షాధారం కింద మెట్టలో అంతర, ప్రధాన పంటగా వర్షాధారం కింద 70 వేల హెక్టార్లలో కంది మాత్రమే సాగు చేశారు. ఈ ఏడు సాగు చేసిన వేరుసెనగ పంట రైతులను నట్టేటముంచింది. అంతర, ప్రధాన పంటగా సాగు చేసిన కందికి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో దిగుబడి తగ్గింది. పంట చేతుకందుతుందన్న ఆశించిన రైతుకు నిరాశే మిగిలింది. పూత, కాత దశలో వర్షాలు కురవకపోవడం, చీడపీడలు వెంటాడటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రైతులు వాతావరణంలో మార్పులు కారణంగా గింజలకు చీడపీడలు ఆశించడంతో పంట పూర్తిగా దెబ్బతింది. దిగుబడి బాగా తగ్గే పరిస్థితి కనిపిస్తోం దని రైతులు వాపోతున్నారు. ఎకరాకు సేద్యం ఖర్చులతో పాటు విత్తనాలు, పిచికారీ మందులకు రూ.22 వేల వరకు వెచ్చించామని అంటున్నారు. సాగు సమయంలో వర్షాలు కురవడంతో వేరుసెనగ స్థానంలో ప్రధాన పంటగా కంది పంటను ఎక్కువగా సాగు చేశాము. వాతావరణ మార్పులతో కంది దెబ్బతిని పూత రాలిపోవడంతో ఈనెలుగా మారింది. ఎకరాకు అర క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి కనపడటం లేదు. కంది రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

# దొంగ ఓట్లు..లెక్కకుమించి



అనంతపురం:ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల పేర్లు జాబితాలో చోటు కల్పించారు. నాలుగు బూత్‌ల్లో 60–70 మంది ఉన్నారని స్థానికులే చెబుతున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజక వర్గమంతా దొంగ ఓట్లు ఉన్నాయని, గత ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే ప్రకాశ్‌రెడ్డి గెలిచారని వాటిని తొలగించాలని ఫిర్యాదు చేశారు. అధికారులంతా ఎమ్మెల్యేకు ఒత్తాసు పలుకుతూ ఓటర్ల జాబితా జోలికి పోలేదని తెలుస్తోంది. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు రాప్తాడు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నాయని తెదేపా నాయకులు మొత్తుకున్నా ఎవరు వినడంలేదని సమాచారం. అనంతపురం నగరంలోని సాయినగర్, రహమత్‌నగర్, ఐదో రోడ్డు, మూడో రోడ్డు, ఆరో రోడ్డు, ఆజాద్‌నగర్, రుద్రంపేటలో ఉన్న వ్యక్తులకు కురుగుంట వైఎస్‌ఆర్ కాలనీలో అత్యధికంగా దొంగ ఓట్లు ఉన్నట్లు గుర్తించారు. రెండేసి ఓట్లు, చనిపోయిన వారు ఓట్లు తొలగించలేదు. కురుగుంటకు చెందిన లక్ష్మీదేవి, కృష్ణవేణి ఇద్దరు అక్కాచెల్లెళ్లు వీరు 12 ఏళ్ల కిత్రమే గ్రామాన్ని వదిలి వెళ్లిపోయారు. కురుగుంటలో పోలింగ్ బూత్ నంబరు 58లో ఇద్దరూ ఓటర్ల జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం అనంతపురం గ్రామీణం రుద్రంపేటలో పోలింగ్ కేంద్రం నంబరు 28లో లక్ష్మీదేవి, 86 బూత్‌లో కృష్ణవేణి పేర్లు జాబితాలో ఉన్నాయి. వీరిద్దరు ప్రతి ఎన్నికల్లో రెండుచోట్ల ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. జాబితా నుంచి దొంగ ఓట్లను తొలగించేందుకు ఏటా ఎన్నికల సంఘం ప్రక్రియ చేపడుతున్నా.. కొన్నిచోట్ల అది సక్రమంగా సాగడం లేదు. వాలంటీర్లను అడ్డంపెట్టుకుని వైకాపా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ తతంగం సాగించారు. అనంతపురం గ్రామీణం కురుగుంట పంచాయతీలో ఇటీవల బూత్‌స్థాయి అధికారులు, వివిధ పార్టీలకు చెందిన ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి పరిశీలించగా.. భారీగా దొంగ ఓట్లు వెలుగు చూశాయి. దొంగఓట్లను తొలగించాలని చెబుతున్నా పట్టించుకోవడం లేదని తెదేపా బూత్‌స్థాయి ఏజెంట్లు ఆరోపిస్తున్నారు. కురుగుంట పంచాయతీలో 58, 59, 60, 61 నాలుగు పోలింగ్ కేంద్రాల్లో 5 వేలు పైచిలుకు ఓటర్లు ఉన్నారు. అందులో 1,132 మంది ఓటర్లు దొంగ ఓట్లు ఉన్నాయని గుర్తించారు. అందులో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి తోపుదుర్తి గ్రామానికి చెందిన ఓటర్లే అత్యధికంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒక చిన్న పంచాయతీలోనే వేలల్లో దొంగ ఓట్లు ఉన్నాయంటే.. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తంగా చూస్తే ఇంకెన్ని ఉంటాయోనన్న సందేహం వ్యక్తమవుతోంది.

బూత్‌స్థాయి అధికారులతో కలిసి తిరిగాం. అనంతపురం నగరం పలు కాలనీలతోపాటు, తోపుదుర్తి గ్రామానికి చెందిన వ్యక్తుల పేర్లు ఇక్కడ జాబితాలో ఉన్నవి గుర్తించాం. రెండేసి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించలేదు. ఇంకా కొన్ని పేర్లు 'సున్నా' ఇంటి నంబరుతో జాబితాలో ఎక్కించారు. వారందరికీ నోటీసులిచ్చి తొలగించాలని బూత్‌స్థాయి అధికారులకు, వీఆర్వో దృష్టికి తీసుకెళ్లాం. అయినా దొంగ ఓట్లు తొలగింపునకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

# పోప్ అజేయ శతకం.. రసవత్తరంగా ఉప్పల్ టెస్టు

భారత్ - ఇంగ్లండ్ మధ్య ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు రసవత్తరంగా మారుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో త్వరగానే ఆలౌట్ అయిన ఇంగ్లండ్..

రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం భారత స్పిన్ త్రయాన్ని, బుమ్రా, సిరాజ్ బౌలింగ్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. ఆ జట్టు యువ బ్యాటర్ ఓలీ పోప్ (208 బంతుల్లో 148 నాటౌట్, 17 ఫోర్లు) అజేయ శతకంతో చెలరేగడంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 77 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 316 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి పోప్‌తో పాటు రిహాన్ అహ్మద్ (16 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇప్పటికే 126 పరుగుల ఆధిక్యంలో ఉంది.

భారత్‌ను 436 పరుగులకు నిలువరించిన ఇంగ్లండ్.. సెకండ్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించింది. ఆ జట్టు ఓపెనర్లు జాక్ క్రాలే (31), బెన్ డకెట్ (47)లు ధాటిగా ఆడి తొలి వికెట్‌కు 9 ఓవర్లలోనే 45 పరుగులు జోడించారు. డకెట్‌ను బుమ్రా ఔట్ చేయగా క్రాలేను అశ్విన్ పెవిలియన్‌కు పంపాడు. ఇదే క్రమంలో భారత్.. జో రూట్ (2), జానీ బెయిర్ స్టో (10), బెన్ స్టోక్స్ (6) వికెట్లను పడగొట్టింది. సహచర బ్యాటర్లు ఒక్కొక్కరుగా క్రీజును వీడుతున్నా పోప్ మాత్రం పట్టుదలగా బ్యాటింగ్ చేశాడు. భారత బౌలర్లు జోరు మీదుండటంతో వికెట్‌ను కాపాడుకుంటూనే పరుగులు రాబట్టాడు. 54 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేసిన




అతడు.. ఆ తర్వాత నెమ్మదించాడు. రెండో సెషన్‌లో ఇంగ్లండ్ బెన్ స్టోక్స్ వికెట్ కోల్పోయాక అతడు మరింత జాగ్రత్తగా ఆడాడు. బంతి పాతబడేదాకా వేచి చూసిన అతడు.. మరో ఎండ్‌లో బెన్ ఫోక్స్ (81 బంతుల్లో 34, 2 ఫోర్లు) కుదురుకోవడంతో బ్యాట్‌కు పనిచెప్పాడు. 154 బంతుల్లో సెంచరీ పూర్తిచేసిన పోప్.. ఫోక్స్‌తో ఆరో వికెట్‌కు 112 పరుగులు జోడించాడు.

అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఫోక్స్ ఔట్ అయినా రిహాన్ తో కలిసి ఇంగ్లండ్ స్కోరుబోర్డును పరుగులు పెట్టిస్తున్నాడు. పోప్ శతకంతో ఈ టెస్టు రసవత్తరంగా సాగనుంది. ఆదివారం (టెస్టు నాలుగో రోజు) ఉదయం సెషన్‌లోనే ఇంగ్లండ్‌ను ఎంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్‌కు అంత మంచిది. బంతి పాతబడేకొద్దీ పిచ్ బ్యాట్‌కు అనుకూలిస్తుండటం రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌కు కలిసొచ్చేదే!

## 'జెంగ్'ను జయించిన సబలెంక..
# బెలారస్ బామదే ఆస్ట్రేలియా ఓపెన్..

డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంక వరుసగా రెండోసారి ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్ ట్రోఫీని సొంతం చేసుకుంది. చైనా యువ సంచలనం కిన్వెన్ జెంగ్‌తో మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా శనివారం ముగిసిన మహిళల సింగిల్స్ ఫైనల్ పోరులో సబలెకం అలవోక విజయం సాధించింది.

రెండో సీడ్ సబలెంక.. 6-3, 6-2 తేడాతో 12వ సీడ్ జెంగ్‌ను జయించింది. ఈ బెలారస్ బామకు ఇది మూడో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ కాగా రెండో ట్రోఫీ. ఈ విజయం ద్వారా సబలెంక.. 2013 తర్వాత ఆస్ట్రేలియా ఓపెన్‌లో బ్యాక్ టు బ్యాక్ విజయాలు సాధించిన తొలి క్రీడాకారిణిగా నిలిచింది. సీజన్ ఆరంభ టోర్నీ అయిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన సబలెంక.. ఈ టోర్నీలో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ట్రోఫీ నెగ్గడం గమనార్హం. తొలి రౌండ్‌లో ఎల్లా సీడెల్‌ను ఓడించిన సబలెంక.. రెండో రౌండ్‌లో బ్రెండా, మూడో రౌండ్‌లో లెసియా సురెంకోను చిత్తు చేసింది. ప్రి క్వార్టర్స్‌లో అమందా అనిసిమోవాను క్వార్టర్స్‌లో బార్బోరా క్రెజికోవాను ఓడించింది. ఇక సెమీస్‌లో అమెరికా యువ సంచలనం కోకో గాఫ్‌ను చిత్తు చేసిన సబలెంక.. ఫైనల్‌లో జెంగ్‌తో పోరులో అలవోక విజయం సాధించింది. ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా టైటిల్ గెలిచిన క్రీడాకారిణుల జాబితాలో 2007 తర్వాత సబలెంక ప్రథమ



స్థానంలో నిలిచింది. ఆ ఏడాది సెరీనా విలియమ్స్ కూడా ఒక్క సెట్ కోల్పోకుండా ట్రోఫీ నెగ్గింది. ఆస్ట్రేలియా ఓపెన్‌లో బ్యాక్ టు బ్యాక్ టోర్నీలు గెలవడం ద్వారా దిగ్గజ ప్లేయర్ల సరసన నిలిచింది. 2009, 2010లో సెరీనా విలియమ్స్ ఈ ఫీట్ సాధించగా 2012, 2013లలో విక్టోరియా అజరెంక వరుసగా రెండు టైటిల్స్ గెలిచింది.ఆ తర్వాత సబలెంకనే ఈ ఘనత సాధించింది. 2022లో సబలెంక.. ఎలీనా రిబాకినాను ఓడించిన విషయం తెలిసిందే. గ్రాండ్‌స్లామ్స్ మొదలయ్యాక ఆస్ట్రేలియా ఓపెన్‌లో బ్యాక్ టు బ్యాక్ టైటిల్స్ (మహిళల సింగిల్స్‌లో) సాధించినవారిలో మార్గరెట్ కోర్ట్, ఎవోన్ గూలాగోంగ్, స్టెఫి గ్రాఫ్,మోనికా సీల్స్, మార్టినా హింగిస్,జెన్నిఫర్ కప్రియాతి, సెరీనా విలియమ్స్, విక్టోరియా అజరెంకల సరసన సబలెంక చేరింది.

# అప్పుడు అత్యధిక స్కోర్ 34.. ఇప్పుడు ఏకంగా సెంచరీ

భారత్‌తో ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాటర్ ఓలీ పోప్ సెంచరీతో కదం తొక్కాడు. భారత గడ్డపై ఏమంత గొప్ప రికార్డు లేని అతడు బజ్ బాల్ ఆటను గుర్తు చేస్తూ వీరోచిత ఇన్నింగ్స్ బాదాడు. టెస్టుల్లో ఐదో శతకం ఖాతాలో వేసుకున్నాడు.

గతంలో తన అత్యధిక స్కోర్‌ను అధిగమిస్తూ శతక గర్జన చేశాడు. జడేజా బౌలింగ్‌లో మూడు పరుగులు తీసి మూడంకెల స్కోర్ సాధించాడు. టీమిండియాపై తొలి సెంచరీ నమోదు చేశాడు. ప్రస్తుతం 128 పరుగులతో ఆడుతున్న పోప్ ఇంగ్లండ్ ఆధిక్యాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాడు.

జట్టు స్కోర్ 113 పరుగుల వద్ద క్రీజులోకి వచ్చిన పోప్.. ఓవైపు వికెట్లు పడుతున్నా పట్టుదలతో ఆడాడు. బుమ్రా యార్కర్లతో హడెల్తించినా ఓపికగా ఆడిన పోప్ క్రీజులో కుదురుకున్నాక తనదైన షాట్లతో విరుచుకుపడ్డాడు. దాంతో, భారత కెప్టెన్ రోహిత్ శర్మ బౌలర్లను మార్చినా ప్రయోజనం లేకపోయింది.




విధ్వంసక సెంచరీతో ఇంగ్లండ్‌కు ఇన్నింగ్స్ పరాభవాన్ని తప్పించడమే కాకుండా.. ఆరో వికెట్‌కు బెన్ ఫోక్స్(34)తో కలిసి 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దాంతో, ఇంగ్లండ్ 85 పరుగుల ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. మరో ఎండ్‌లో పాతుకుపోయిన ఫోక్స్‌ను అక్షర్ పటేల్ బోల్తా కొట్టించాడు. దాంతో, ఇంగ్లండ్ 276 వద్ద ఆరో వికెట్ కోల్పోయింది.

# డబ్ల్యూపీఎల్ ఆడాలా?.. దేశం తరపున ఆడాలా?
## అయోమయంలో ఇంగ్లండ్ క్రికెటర్లు

మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ తేదీలు రావడంతో అన్ని ఫ్రాంచైజీలు లీగ్‌కు సన్నద్ధతపై దృష్టి పెట్టాయి. పలువురు విదేశీ క్రికెటర్లు జట్టుతో కలిసేందుకు రెడీ అవుతున్నారు.

అయితే.. ఇంగ్లండ్ మహిళా క్రికెటర్లకు మాత్రం ఇప్పుడు పెద్ద సందిగ్ధం వచ్చి పడింది. ఏంటంటే..? డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 17 వరకు జరుగనుంది. 22 మ్యాచ్‌ల ఈ టోర్నీ ముగిసిన రెండు రోజులకే న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ ఉంది. ఆ తర్వాత అక్టోబర్‌లో మహిళల టీ20 వరల్డ్ కప్ జరుగనుంది. ఒకవేళ డబ్ల్యూపీఎల్‌లో ఆడితే నేరుగా కివీస్తో పొట్టి సిరీస్‌లోఆడాల్సి వస్తుంది. అందుకని దేశానికి ఆడాలా? డబ్ల్యూపీఎల్ నుంచి తప్పుకోవాలా? అని ఇంగ్లండ్ క్రికెటర్లు అయోమంలో పడ్డారు. అయితే.. దేశానికే తొలి ప్రాధాన్యం ఇచ్చేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. ఇంగ్లండ్ ప్లేయర్ లారెన్ బెల్ ఇప్పటికే టోర్నీ నుంచి వైదొలిగొంది. రెండో సీజన్‌లో యూపీ వారియర్స్ ఫ్రాంచైజీ తరఫున ఆడాల్సిన ఆమె న్యూజిలాండ్ సిరీస్ కోసం జట్టును వీడింది. ఆమె స్థానంలో శ్రీలంక కెప్టెన్




చమరి ఆటపట్టు జట్టుతో కలువనుంది.

ఇంగ్లండ్ మహిళా క్రికెటర్లలో పలువురు డబ్ల్యూపీఎల్‌లో ఆడుతున్నారు. అలిసే క్యాప్సే, ఇసీ వాంగ్, నాట్ స్కీవర్ బ్రంట్, హీథర్ నైట్, సోఫీ ఎకిల్‌స్టోన్, డానీ వ్యాట్‌లు రెండో సీజన్‌లోనూ సత్తా చాటేందుకు ఎదురుచూస్తున్నారు. నిరుడు జరిగిన తొలి సీజన్‌లో ముంబై ఇండియన్స్ విజయాల్లో నాట్ స్కీవర్ బ్రంట్, ఇసీ వాంగ్ కీలక పాత్ర పోషించారు. దాంతో, ముంబై ఈ ఇద్దరినీ రీటైన్ చేసుకుంది.

# ఆ ముగ్గురి సెంచరీలు మిస్. 92 ఏండ్లలో ఇదే తొలిసారి

ఉప్పల్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా బ్యాటర్లు ముగ్గురు సెంచరీలకు చేరువగా వచ్చి ఔటయ్యారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్, స్టార్ బ్యాటర్ కెఎల్ రాహుల్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాలు 80లలో ఔట్ అయి శతకాలు మిస్ చేసుకున్నారు.

92 ఏండ్ల భారత క్రికెట్ చరిత్ర (1932లో భారత్.. ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్ ఆడింది) లో ఇలా జరుగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. రాహుల్, జడేజాలు 14 పరుగుల తేడాతో మూడంకెల స్కోరుకు దూరంగా నిలిచారు.

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడిన జైస్వాల్.. 74 బంతుల్లోనే 10 బౌండరీలు, 3 భారీ సిక్సర్లతో 80 పరుగులు చేశాడు. తొలి రోజు దూకుడుగా ఆడిన జైస్వాల్.. రెండో రోజు రూట్ బౌలింగ్‌లో అతడికే క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. రాహుల్ కూడా సెంచరీ చేసే దిశగా సాగాడు. రెండో రోజు ఆటలో రాహుల్ ఆటే హైలైట్. వన్డే వరల్డ్ కప్ ఫామ్‌ను కొనసాగిస్తూ ఆడిన రాహుల్.. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. 123 బంతుల్లో 8 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 86 రన్స్ చేసిన రాహుల్.. హర్ట్లీ బౌలింగ్‌లో రిహాన్ అహ్మద్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

ఇక జడేజా విషయానికొస్తే.. భారత్‌కు భారీ ఆధిక్యం అందించడంలో




జడ్డూ కీలక పాత్ర పోషించాడు. రాహుల్‌తో పాటు శ్రీకర్ భరత్, అక్షర్ పటేల్ తో కలిసి కీలక భాగస్వామ్యాలు నిర్మించిన జడ్డూ.. 180 బంతులాడి 87 రన్స్ చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు, 2 సిక్సర్లున్నాయి.

జడ్డూ మరో 13 పరుగులు చేసుంటే శతకం పూర్తిచేసుకునేవాడు. జడేజాను రూట్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఈ ముగ్గురు శతకాలు మిస్ చేసుకున్నా మెరుగ్గా రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 436 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్ 190 పరుగుల ఆధిక్యం దక్కించుకుంది.

# రూబిక్ క్యూబ్స్‌తో షమీ బొమ్మ..

సొంతగడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్ లో భారత పేసర్ మహ్మద్ షమీ ఏ రేంజ్‌లో చెలరేగాడో చూశాం. బుల్లెట్ లాంటి బంతులతో టీమిండియా గెలుపు గుర్రంగా మారిన ఈ స్పీడ్‌స్టర్ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ఈ స్టార్ బౌలర్ దూరమైనప్పటికీ అతడి వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అందులో ఒక యువ అభిమాని రూబిక్ క్యూబ్స్ తో షమీ బొమ్మ వేశాడు. అది కూడా కళ్లకు గంతలు కట్టుకొని రూబిక్ క్యూబ్స్‌ను చకచకా సెట్ చేసి స్పీడ్‌స్టర్ బొమ్మ వేశాడు. దాంతో, షమీతో పాటు అక్కడ ఉన్నవాళ్లంతా ఆ కుర్రాడి ప్రతిభకు ఫిదా అయ్యారు.



# జడ్డూ జాదూగర్.. ఆష్ అన్న అదుర్స్

భారత స్పిన్ ద్వయం రవిచంద్రన్ అశ్విన్ - రవీంద్ర జడేజాలు ఇంగ్లండ్‌కు మరోసారి తమ స్పిన్ రుచి చూపించారు. తమ చేతుల్లో నుంచి వచ్చే బంతి ఎన్ని గింగిరాలు తిరిగి ఎటుపోతుందోనన్న భయం బ్యాటర్లకు ఉండాలని హెచ్చరించారు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు కీలక బ్యాటర్లు అయిన జానీ బెయిర్ స్టో, బెన్ స్టోక్స్‌ల వికెట్లు ఈ ద్వయానికే దక్కగా ఈ ఇద్దరూ ఔట్ అయిన బంతులు మాత్రం నభూతో నభవిష్యత్. దిగ్గజ స్పిన్నర్లు షేన్ వార్న్ బాల్ ఆఫ్ ది సెంచరీ, ముత్తయ్య మురళీధరన్ స్పిన్ మాయాజాలాన్ని గుర్తుకుతెస్తూ అశ్విన్, జడేజాలు.. ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపారు. బెయిర్ స్టోను జడ్డూ ఔట్ చేయగా స్టోక్స్‌ను ఆష్ అన్న (అశ్విన్‌ను అభిమానులు పిలుచుకునే పేరు) క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అయ్యాయి. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో భాగంగా రూట్ నిష్క్రమణ అనంతరం బెయిర్ స్టో క్రీజులోకి వచ్చాడు. అప్పటికే జడేజా, అశ్విన్ బౌలింగ్‌లో స్పిన్‌ను తప్పించుకుంటూ ఆడుతున్న బెయిర్ స్టో.. 28వ ఓవర్లో జడేజాను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ ఓవర్లో నాలుగో బంతిని జడ్డూ ఆఫ్ స్టంప్‌కు కొద్దిగా దూరంగానే విసిరాడు. బెయిర్ స్టో కూడా బంతి వికెట్ల మీదుగా పోదుగా అని రైట్ లెగ్‌తో ముందుకు పెట్టి బంతిని అడ్డుకోవాలని చూశాడు. బంతి కాస్తా మిస్ అయింది. కానీ క్రీజులోకి రాగానే బాల్ గమనాన్ని మార్చుకుని ఆఫ్ స్టంప్ మీదున్న బెయిల్స్‌ను ఎగురగొట్టింది. భారత ఆటగాళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. బెయిర్ స్టోకు ఏం జరిగిందో అర్థం కావడం లేదు. అసలు వికెట్ల మీదకు రాదనుకున్న బంతి బెయిల్స్‌ను ఎలా ఎగరగొట్టింది..? అంటూ ఏమీ అర్థంకాక కాసేపు క్రీజులోనే ఉండి ఇక తప్పక అక్కడ్నుంచి వెళ్లిపోయాడు.బెయిర్ స్టో స్థానంలోనే బ్యాటింగ్‌కు వచ్చిన స్టోక్స్ కూడా భారత స్పిన్‌ను ఎదుర్కొనేందుకు తంటాలుపడ్డాడు. 33 బంతులాడి



ముక్కీ మూలిగి ఆరు పరుగులు మాత్రమే చేసిన అతడు.. అశ్విన్ వేసిన 37వ ఓవర్లో తొలి నాలుగు బంతులలో రెండింటికి సింగిల్స్ రాబట్టాడు. కానీ ఐదో బంతిని అశ్విన్ కాస్త తక్కువ లెంగ్త్‌లో ఆఫ్ స్టంప్ (స్టోక్స్‌కు) కొద్దిపాటి దూరంతో విసిరాడు. స్టోక్స్ దానిని డిఫెన్స్ ఆడబోయాడు. అప్పటికే అతడు ఆఫ్ స్టంప్ మినహా వికెట్లను పూర్తిగా కవర్ చేశాడు. కానీ స్టోక్స్ నుంచి మిస్ అయిన బంతి నేరుగా ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. ఇక్కడా సేమ్ సీన్ రిపీట్. ఆశ్చర్యపోవడం స్టోక్స్ వంతైతే టీమిండియా ఆటగాళ్లు సంబురాల్లో తేలిపోయారు.

బెన్ స్టోక్స్‌ను ఔట్ చేయడం ద్వారా అశ్విన్ మరో ఘనత సాధించాడు. టెస్టులలో ఒక బ్యాటర్‌ను అత్యధిక సార్లు ఔట్ చేసినవారిలో అశ్విన్.. కపిల్ దేవ్ రికార్డును సమం చేశాడు. కపిల్ దేవ్.. పాకిస్తాన్ మాజీ బ్యాటర్ ముదస్సర్ నజర్‌ను 12 సార్లు ఔట్ చేశాడు. తాజాగా స్టోక్స్‌ను ఔట్ చేయడం ద్వారా అశ్విన్ కూడా కపిల్ సరసన చేరాడు. తద్వారా ఇంగ్లండ్ మాజీ ఆటగాడు అలిస్టర్ కుక్ ను ఇషాంత్ శర్మ 11 సార్లు ఔట్ చేసిన రికార్డును బ్రేక్ చేశాడు. అంతేగాక టెస్టులలో 25 ఇన్నింగ్స్‌లలో అశ్విన్‌ను ఎదుర్కొన్న స్టోక్స్.. అతడి బౌలింగ్‌లో 232 పరుగులు చేసి 12 సార్లు ఔట్ అయ్యాడు.

# కేకేఆర్ వద్దని గెంటేసింది.. కట్‌చేస్తే.. వరుసగా
## రెండో డబుల్ సెంచరీతో స్ట్రాంగ్ కౌంటర్

రంజీ ట్రోఫీలో తమిళనాడు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీశన్ మరోసారి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు.

కోయంబత్తూరులో చండీగఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. ఇది అతనికి వరుసగా రెండో డబుల్ సెంచరీ. గతంలో రైల్వేస్‌తో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో జగదీశన్ 245 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. నారాయణ్ రెండో డబుల్ సెంచరీ పూర్తి చేసిన సమయంలో 17 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు.

ఈ సీజన్‌లో అతనికిది రెండో డబుల్ సెంచరీ.

దీంతో నారాయణ్ ఓ ప్రత్యేక క్లబ్‌లోకి అడుగుపెట్టారు. రంజీ ట్రోఫీ సీజన్‌లో కనీసం రెండు డబుల్ సెంచరీలు చేసిన తమిళనాడు నుంచి మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతనికి ముందు, WV రామన్ 1988-89 సీజన్‌లో 3 డబుల్ సెంచరీలు చేశాడు. అదే సమయంలో, 1991-92లో, రామన్ 2 డబుల్ సెంచరీలు చేశాడు. నారాయణ్ కంటే ముందు, అభినవ్ ముకుంద్ 2011-12 సీజన్‌లో రెండు డబుల్ సెంచరీలు సాధించిన ఘనతను కూడా సాధించాడు.

నారాయణ్ జగదీశన్ వరుసగా రెండో డబుల్ సెంచరీని సాధించడానికి ముందు , చండీగఢ్ తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో చండీగఢ్ జట్టు 111 పరుగులకు ఆలౌటైంది. కునాల్ మహాజన్ (28) మినహా చండీగఢ్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా క్రీజులో నిలవలేకపోయారు. తమిళనాడు తరపున సందీప్ వారియర్, ఆర్ సాయి కిషోర్ చెరో



3 వికెట్లు తీశారు.

**300 పరుగులు దాటిన తమిళనాడు ఆధిక్యం..**

చండీగఢ్ 111 పరుగులకు సమాధానంగా తమిళనాడు వార్త రాసే సమయానికి 2 వికెట్లకు 410 పరుగులు చేసింది. నారాయణ్ జగదీషన్ 284 బంతుల్లో 217 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు 17 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టాడు. అతనితో పాటు ప్రదోష్ రంజన్ పాల్ కూడా సెంచరీ సాధించాడు. తమిళనాడు తొలి ఇన్నింగ్స్‌లో 300 పరుగులకు పైగా ఆధిక్యం సాధించింది. IPL 2024 వేలానికి ముందు నారాయణ్ జగదీషన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ విడుదల చేసింది. ఆ తర్వాత వేలం జాబితాలో చోటు దక్కించుకోలేదు.

ఈ కారణంగా అతను వేలంలో పాల్గొనలేకపోయాడు. ఈసారి ఐపీఎల్‌లో ఆడటం లేదు. గత ఐపీఎల్‌లో నారాయణ్ విఫలమయ్యాడు. అతను KKR కోసం 6 మ్యాచ్‌ల్లో 89 పరుగులు మాత్రమే చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**